www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
మంగళవారం

# వెలుతురు

రంగారెడ్డి। 23, జనవరి 2024
తెలుగు దిన పత్రిక
సంపుటి: 5 సంచిక: 244, పేజీలు: 12, వెల: రూ.5/-



అయోధ్య కరసేవలో బండి సంజయ్ స్వయంగా పాల్గొన్న నాటి పాత చిత్రం. ఆ చిత్రాన్ని చూడగానే అయోధ్య కరసేవ నాటి స్మృతులను గుర్తు చేసుకున్న బండి సంజయ్....

# అయోధ్యలో ఆవిష్కృతమైన ఆధ్యాత్మిక అద్భుతం

## 5 శతాబ్దాల తర్వాత సొంత గూటికి శ్రీరాముడు

- సాకేతపురిలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ
- కళ్లకు కట్టిన వస్త్రం తీసి.. కాటుక దిద్ది.. అద్దం చూపి
- నరేంద్ర మోదీ చేతుల మీదుగా చారిత్రక మహోత్సవం
- తొలి హారతి ఇచ్చి దర్శనం చేసుకున్న ప్రధాని మోదీ
- అభిజిత్ లగ్నంలో 84 సెకన్లపాటు కొనసాగిన క్రతువు
- గర్భగుడిలో యోగి, ఆనందీ, మోహన్ భాగవత్ కూడా
- తర్వాత శివుడికి అభిషేకం, జటాయు విగ్రహావిష్కరణ
- రామ మందిర నిర్మాణ కార్మికులకు మోదీ సత్కారం
- 8000 మందికిపైగా అతిథులు కార్యక్రమానికి హాజరు



**అయోధ్య, జనవరి 22, (వెలుతురు):** మనం జీవించి ఉండగా ఈ జన్మలో కళ్లజూస్తామా!? అని ఎంతోమంది భారతీయులు ఆకాంక్షించిన అద్భుతం అయోధ్యలో ఆవిష్కృతమైంది! అక్కడ రామ మందిరం నిర్మించాలన్న హిందువుల కల సాకారమైంది! టెంట్‌లో ఉన్న రాముడు మందిరంలోకి రావాలన్న రామ భక్తుల ఆకాంక్ష ఫలించింది! భారత రాజకీయ, ఆధ్యాత్మిక చరిత్రలోనే మహోన్నత ఘట్టానికి శ్రీకారం చుట్టుకుంది! అయోధ్యలో దాదాపు 8000 మంది అతిథులుబీ ప్రపంచవ్యాప్తంగా టీవీ తెరలపై కోట్లాదిమంది భారతీయులు భక్తి తన్మయత్వంతో చూస్తుండగా సాకేతపురిలో కొత్తగా నిర్మించిన ఆలయంలో 51 అంగుళాల(4.25 అడుగుల) బాల రాముడు కొలువుదీరాడు! ప్రధాని మోదీ చేతుల మీదుగా రామయ్య ప్రాణ ప్రతిష్ఠ వేడుక సోమవారం అభిజిత్ లగ్నంలో అంగరంగ వైభవంగా జరిగింది. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ మధ్యాహ్నం 12 గంటలకు ప్రాణ ప్రతిష్ఠ క్రతువు ప్రారంభమైంది. తొలుత ప్రధాని మోదీ స్వామి వారికి పట్టు వస్త్రాలు, వెండి ఛత్రం సమర్పించారు. సరిగ్గా 12 గంటల 29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల వరకూ అంటే 84 సెకన్లపాటు రామయ్య ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించారు. పండితులు మూల మంత్రాలను పఠిస్తుండగా.. తొలుత, విగ్రహం కళ్లకు అచ్ఛాదనగా కట్టిన వస్త్రాన్ని మోదీ తొలగించారు. అనంతరం, బంగారంతో చేసిన చిన్న కడ్డీతో బాల రాముడి కళ్లకు కాటుక దిద్దారు. తర్వాత ఆయనకు అద్దాన్ని చూపించారు. చివరిగా, తొలి మహా హారతిని మోదీ ఇచ్చారు. తామర పువ్వును రాముడి పాదాల వద్ద ఉంచి, సాష్టాంగ నమస్కారం చేశారు. దీనితో ప్రాణ ప్రతిష్ఠ క్రతువు పూర్తయింది. ఆ వెంటనే, ఎడమ చేతిలో విల్లు, కుడి చేతిలో బాణం ధరించిన ఐదు సంవత్సరాల అయోధ్య రాముడు చిరు మందహాసం, ప్రసన్న వదనంతో భక్తులకు దర్శనమిచ్చాడు. పసుపు రంగు పంచె, రాళ్లు పొదిగిన స్వర్ణాభరణాలు, ఎరుపు, పసుపు, వంకాయ రంగు పువ్వులతో కూడిన దండలు ధరించిన రామయ్య నయనానందకరంగా కనిపించాడు. దాంతో, జైశ్రీరాం నినాదాలు అయోధ్యలో మార్మోగాయి. కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీతోపాటు ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎసఎస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ మాత్రమే గర్భ గుడిలో ఆశీనులయ్యారు. తొలుత వారు రాముడిని దర్శించుకున్న తర్వాత అతిథులనూ అనుమతించారు. మంగళవారం నుంచి భక్తులు రాముడిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. దాదాపు ఐదారు అంగుళాల ఎత్తు మాత్రమే ఉన్న రామ్‌లల్లా విగ్రహాలనూ అక్కడే ఉంచారు. కార్యక్రమానికి 11 వేల మందికిపైగా అతిథులకు ఆహ్వానాలు పంపగా.. ఎనిమిది వేల మందికిపైగా ఆధ్యాత్మికవేత్తలు, రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, సినీ నటులు, క్రీడాకారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. అయోధ్య మహోత్సవాన్ని బీజేపీ రాజకీయం చేసిందని ఆరోపిస్తూ ప్రతిపక్షంతోపాటు వివిధ పార్టీల నేతలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అనంతరం, అక్కడికి కొద్ది దూరంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు మోదీ సహా ఇతర నేతలు చేరుకున్నారు. అక్కడ అతిథులను ఉద్దేశించి ప్రసంగించారు. 'మన రాముడు తిరిగొచ్చాడు' అని మోదీ అనడంతోనే జైశ్రీరాం నినాదాలు మార్మోగాయి. ఆ తర్వాత కుబేర్ తిల ప్రాంతంలోని శివ లింగానికి మోదీ అభిషేకం చేశారు. ఆలయ ప్రాంగణంలో జటాయు విగ్రహాన్ని ఆవిష్కరించారు. రామ మందిర నిర్మాణంలో పాల్పంచుకున్న కార్మికులను సత్కరిస్తూ గులాబీ రేకులను వారిపై చల్లారు. చివరిగా, 11 రోజులపాటు తాను కొనసాగించిన అనుష్ఠానాన్ని ముగించి.. ఆలయ ట్రస్ట్ కోశాధికారి గోవింద్ దేవ్ గిరి అందించిన 'చర్నామృత్' ప్రసాదాన్ని స్వీకరించారు.

### మంగళ ధ్వనులతో మంత్రముగ్ధం

ప్రాణ ప్రతిష్ఠకు ముందు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ప్రాచుర్యం పొందిన 50 రకాల సంప్రదాయ వాయిద్యాలతో రామచంద్ర ప్రభువుకు 'మంగళ ధ్వనులు' వినిపించారు. అనంతరం స్వరార్చన చేశారు. ఢిల్లీకి చెందిన సంగీత నాటక అకాడమీ సహకారంతో అయోధ్యకు చెందిన ప్రముఖ కవి యతీంద్ర మిశ్రా దీనిని నిర్వహించారు. ఉత్తరప్రదేశ్ నుంచి ఢోలక్, ఫ్లూట్, పంఖవాజ్‌బీ ఆంధ్రప్రదేశ్ నుంచి ఘటంబీ కర్ణాటక నుంచి వీణబీ తమిళనాడు నుంచి నాగస్వరం, మృదంగం, తవిల్‌బీ పంజాబ్ నుంచి అగ్గోజాబీ మహారాష్ట్ర నుంచి సుందరిబీ ఒడిసా నుంచి మర్దలబీ మధ్యప్రదేశ్ నుంచి సంతూర్‌బీ ఛత్తీసగఢ్ నుంచి తంబురబీ ఢిల్లీ నుంచి షెహనాయ్‌బీ జార?ండ్ నుంచి సితార్ తదితర వాయుద్యాలతో మంగళ ధ్వనులు మోగించారు. సోను నిగమ్, అనురాధా పౌఢ్వాల్, శంకర్ మహదేవన్ తదితరులు స్వరార్చన చేశారు. అలాగే, అయోధ్య వీధులన్నీ 'రాముడొచ్చాడు', 'అవధ్‌కు రాముడొచ్చాడు' తదితర పాటలతో మార్మోగాయి.



## రాహుల్ జోడోయాత్రకు బ్రేకులు

### అసోంలో బతద్రవ సత్ర ఆలయ దర్శనానికి రాహుల్‌కు అనుమతి నిరాకరణ

### పార్టీ శ్రేణులతో కలసి రాహుల్ ధర్నా

**న్యూఢిల్లీ, జనవరి 22, (వెలుతురు):** భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా అసోంలో పర్యటిస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఆటంకాలు ఎదురయ్యాయి. సోమవారం ఉదయం బతద్రవ సత్ర ఆలయ సందర్శనకు వెళ్తున్న రాహుల్‌ను అధికారులు అడ్డుకున్నారు. ఆ తర్వాత కొన్ని గంటలకే మోరిగావ్ జిల్లాలో రాహుల్ పాదయాత్రను, వీధి సమావేశాన్ని నిలిపివేయాలని ఆ జిల్లా యంత్రాంగం సూచించింది. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు దుండగులు ప్రయత్నించే అవకాశమున్నందున అనుమతి నిరాకరిస్తున్నట్టు పేర్కొంది. 'ఒకే రోజు రెండు ప్రధాన కార్యక్రమాలు.. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ, భారత్ జోడో న్యాయ్ యాత్ర జరుగుతున్నాయి. దీన్ని అదనుగా తీసుకుని సంఘ విద్రోహశక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశముందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. శాంతి భద్రతలను కాపాడటంతో పాటు జెడ్ ప్లస్ సెక్యూరిటీలో ఉన్న రాహుల్‌ను దృష్టిలో ఉంచుకుని.. బిహుతోలి వద్ద కాంగ్రెస్ సమావేశాన్ని నిర్వహించవద్దని కోరుతున్నాం. అలాగే మోరిగావ్ పట్టణంలో శ్రీమంత శంకర్‌దేవ చౌక్ నుంచి పాదయాత్రను నిలిపివేయాలని అభ్యర్థిస్తున్నాం' అని కాంగ్రెస్ పార్టీకి మోరిగావ్ జిల్లా కమిషనర్ లేఖ రాశారు. అంతకుముందు బతద్రవ సత్ర ఆలయానికి వెళ్లకుండా తనను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులతో కలసి రాహుల్ ధర్నా చేశారు. ప్రధాని మోదీ,

మిగతా.. 2లో



## ఎమ్మెల్సీలుగా.. బల్మూరి, మహేష్‌గౌడ్‌ల ఎన్నిక ఏకగ్రీవం

- ఇతర పార్టీల నుంచి దాఖలు కాని నామినేషన్లు
- ఆర్ఐ నుంచి ధ్రువీకరణ పత్రాలు అందుకున్న నేతలు

**హైదరాబాద్, జనవరి 22, (వెలుతురు):** ఎమ్మెల్యే కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు గానూ టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్, ఎన్ఎసయూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌ల ఎన్నిక ఏకగ్రీవమైంది. నిజానికి ఈ రెండు స్థానాలకూ ఈ నెల 29న పోలింగ్ జరగాల్సి ఉంది. వేర్వేరుగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మినహా సభలోని ఏ ఇతర పార్టీకీ ఆ రెండు సీట్లను దక్కించుకునేంత సంఖ్యాబలం లేదు. ఈ స్పష్టత ఉండడంతో కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయి. షెడ్యూల్ ప్రకారం.. నామినేషన్ల ఉపసంహరణకు గడువు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ముగియడంతో బల్మూరి వెంకట్, మహేషకుమార్‌గౌడ్‌ల ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డి ప్రకటించారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో ఇరువురికి ఆయన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.



## అంతా అయోధ్యే!

- రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట ఉత్సవాలు
- జై శ్రీరామ్ నినాదాల హెూరు.. అన్నదానాలు
- ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ.. పోటెత్తిన భక్తులు
- ఇళ్లలో పిండివంటలు, స్వీట్లు.. సాయంత్రం దీపాలు
- ర్యాలీలు.. బాణాసంచా పేల్చి సంభద్రాచలంలో రోజంతా ప్రత్యేక కార్యక్రమాలు
- రాజ్‌భవన్‌లో శ్రీరామచంద్రస్వామికి పూజలు
- కీర్తనలు, భజనల్లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్, జనవరి 22, (వెలుతురు):** అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహానికి ప్రాణప్రతిష్ట సందర్భంగా సోమవారం హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు జరిగాయి. ఇళ్లపై శ్రీరాముడి జెండాలు రెపరెపలాడాయి. శోభాయమానంగా తీర్చిదిద్దిన ఆలయాలకు భక్తులు పోటెత్తారు.

మిగతా.. 2లో




## మళ్లీ టీఆర్ఎస్?

- నెలాఖరులోపు గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం
- లోక్‌సభ ఎన్నికలకు పార్టీ అభ్యర్థులు ఎవరన్నదానిపై కూడా
- బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చడంపై తీవ్రంగా సమాలోచన
- లోక్‌సభ సన్నాహక సమావేశాల్లో కార్యకర్తల డిమాండ్ ఇదే
- కేడర్ లేవనెత్తిన విషయాలు ఎప్పటికపుడు కేసీఆర్ దృష్టికి
- కొందరు ఎమ్మెల్యేలు చిన్నచూపు చూశారని శ్రేణుల ఆవేదన

**హైదరాబాద్, జనవరి 22 (వెలుతురు):** పార్టీ పేరును టీఆర్ఎసగా మార్చడం సహా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరు లోపు ముఖ్య నేతలతో సమావేశమై.. లోక్‌సభ నియోజకవర్గాల సమీక్ష సందర్భంగా కార్యకర్తలు చేసిన సూచనలు, వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారం, పార్టీ కమిటీల ఏర్పాటు, భవిష్యత్ కార్యాచరణపై కేసీఆర్ స్పందిస్తారని సమాచారం. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థులు ఎవరన్నది కూడా తేల్చనున్నారని బీఆర్ఎస్ ముఖ్యులు పేర్కొంటున్నారు. ఈ నెల 3న మొదలై సోమవారం వరకు జరిగిన లోక్‌సభ నియోజకవర్గాల సమీక్షలో

మిగతా.. 2లో

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా రిటైర్డ్ డీజీపీ!

- మాజీ ఐపీఎస్ పేరును గవర్నర్ ఆమోదం కోసం పంపిన ప్రభుత్వం
- విదేశీ పర్యటన నుంచి రాగానే టీఎస్‌పీఎస్సీపై దృష్టి పెట్టిన సీఎం
- చైర్మన్ పదవికి 50కి పైగా దరఖాస్తులు.. సభ్యుల పదవులకు 320
- దరఖాస్తులను పరిశీలించిన సెర్చ్ కమిటీ



**హైదరాబాద్, జనవరి 22, (వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎసపీఎస్సీ) చైర్మన్‌గా రిటైర్డ్ డీజీపీని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. ఐపీఎస్ అధికారిగా పనిచేసిన ఆయన ఎంపిక ద్వారా నిరుద్యోగుల్లో నమ్మకాన్ని ఏర్పరచడంతో పాటు నియామక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. చైర్మన్‌గా ఆయన పేరును ప్రతిపాదిస్తూ ఆమోదం కోసం గవర్నర్‌కు పంపించినట్టు సమాచారం. గవర్నర్ ఆమోదించిన వెంటనే ఆయన చైర్మన్‌గా నియమితులు కానున్నారు. డీజీపీగా పనిచేసి రిటైరైన వారిలో 62 ఏళ్లలోపు ఉన్న మాజీ అధికారి మహేందర్ రెడ్డి మాత్రమే ఉన్నారు. చైర్మన్ పోస్టుకు ఆయన పేరునే ప్రభుత్వం ఎంపిక చేసినట్టుగా తెలుస్తోంది. విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఎసపీఎస్సీ చైర్మన్ పదవి భర్తీపై దృష్టి పెట్టారు. చైర్మన్‌తో పాటు సభ్యుల పోస్టుల కోసం ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. వాటిని సోమవారం సెర్చ్ కమిటీ పరిశీలించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆధ్వర్యంలోని ఈ కమిటీ సమావేశంలో లా సెక్రటరీ తిరుపతి, జీఏడీ అధికారిణి నిర్మల పాల్గొన్నారు. ఈ పోస్టుల కోసం వివిధ రంగాలకు చెందిన వారి నుంచి సుమారు 371 దరఖాస్తులు వచ్చినట్టు తెలిసింది. ఇందులో 50కి పైగా చైర్మన్ పోస్టు కోసం వచ్చినట్టు సమాచారం. టీఎసపీఎస్సీలో చైర్మ న్ పోస్టుతోపాటు 11 సభ్యుల పోస్టులున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరు సభ్యులు కొనసాగుతున్నారు. ఇం దులో ఒక సభ్యురాలు రాజీనామా చేసినా ఇంకా గవర్నర్ ఆమోదించలేదు. మరో సభ్యురాలు కూడా రాజీనామా చేసే అవకాశం ఉంది. దాంతో మొత్తం 11 పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉంది. సాంకేతికంగా ప్రస్తుతం 9 సభ్యుల పోస్టు లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం చైర్మన్ పోస్టుకు సంబంధించిన ప్రతిపాదనను ప్రభుత్వం గవర్నర్‌కు పం పించినట్టు తెలిసింది. టీఎసపీఎస్సీని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాదిరిగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. సాధారణంగా టీఎసపీఎస్సీలో 50శాతం పోస్టులకు సివిల్ సర్వీసెసలో పనిచేసిన వారిని, మిగిలిన సగానికి సైన్స్, టెక్నాలజీ, అకడమిక్ తదితర రంగాల్లోని నిపుణులను పరిగణనలోకి తీసుకోనున్నారు. గత ప్రభుత్వం టీఎసపీఎస్సీ ఆధ్వర్యంలో చేపట్టిన నియామకాలపై తీవ్ర గందరగోళ పరిస్థితి ఏర్పడిన విషయం తెలిసిందే. పలు పోస్టుల పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ కావడం, పరీక్షలు రద్దు చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. అనేక పోస్టుల పరీక్షలు వాయిదా పడ్డాయి.

మిగతా.. 2లో

GeneralNEWS



# దీపకాంతుల్లో వెలుగుల్లో అయోధ్య

### ప్రధాని పిలుపుతో దీపాలు వెలిగించిన ప్రజలు

### అధికార నివాసంలో జ్యోతి వెలగించిన మోడీ

**అయోధ్య,జనవరి22వెలుతురు:** అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ ఉదయం అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం దీపకాంతులతో వెలగింది. సరయూ తీరంలో వేలాది దీపాలను వెలగించారు. ప్రధాని మోడీ పిలుపుతో అయోధ్య సరయూ తీరం వెంట ప్రజలు తండోపతండాలుగా వచ్చి వెలిగించారు. ఈ కార్యక్రమానికి దేశ నలుమూలల నుంచి అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం ఈ మహత్తర ఘట్టం గురించి ప్రధాని మోదీ ప్రసంగించారు. అయోధ్యలో బాల రాముడిని ప్రతిష్ఠించుకున్న సందర్భంగా సాయంత్రం దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ రామ జ్యోతిని వెలిగించాలని పౌరులకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా నరేంద్ర మోదీ ఢిల్లీలోని తన నివాసంలో బలరాముని విగ్రహాన్ని ఏర్పాటు చేసి దీపారాధన చేశారు. అలాగే సరయూ నది తీరంలో కొలువైన బాల రాముని ఆలయంలో దీపాలను వెలిగించారు.

అయోధ్యలో ఎటుచూసినా రామనామ సంకీర్తనలు.. ఆధ్యాత్మిక కోలాహలమే కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ప్రతి ఇంటా ధర్మజ్యోతి వెలిగించాలన్నారు. అయోధ్యా నగరం ఒక వైపు విద్యుత్ కాంతులు, మరోవైపు దీపాలంకరణ మధ్య మిరిమిట్లుగొలుపుతోంది. ఈ కార్యక్రమంలో దీపాలు



వెలిగించేందుకు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీరాముని మహానామాన్ని జపిస్తూ తన్మయత్వంలో మునిగి తేలారు. అయోధ్యా నగరం మొత్తం ఆధ్యాత్మిక శోభతో సరికొత్త తేజంతో కళకళలాడుతోంది. మరోవైపు భక్తులంతా శ్రీరాముడికి ప్రత్యేక పూజలు చేస్తూ దీపాలు వెలిగిస్తున్నారు. దీపోత్సవంతో హనుమాన్‌గడీ భక్తులతో కిక్కిరిసిపోయింది. శ్రీరాముడి ఆగమనానికి గుర్తుగా ఆలయాల్లో, ఇంటికి నలువైపులా భక్తులు దీపం వెలిగిస్తున్నారు. ప్రధాన గుమ్మానికి ఇరువైపులా దీపాలు పెడుతున్నారు. ఇలా చేస్తే ఇంట్లో సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని భక్తులు విశ్వసిస్తున్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

### మహారాష్ట్ర డిప్యూటీ ఫడ్నవీస్ హెచ్చరిక

**ముంబై,జనవరి22వెలుతురు:** మహారాష్ట్రలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరించారు. ముంబై శివారుల్లో ఆదివారం కార్లు, బైకులతో ర్యాలీ తీసిన రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘటన డిప్యూటీ? సీఎం దేవేంద్ర ఫడ్నవీసు స్పందించారు. మహారాష్ట్రలో శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం కఠినంగా ఉంటుందని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని సహించేది లేదని పేర్కొన్నారు. అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ వేడుకల నేపథ్యంలో 10-12 మంది కార్లు, మెటర్ సైకిల్స్‌తో ఆదివారం రాత్రి ముంబై శివారుల్లో శ్రీరాముడి నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. మరో వర్గం టపాసులు పేల్చింది. ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధం ఉన్న 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ ఘటనకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్ అధారంగా ఈ ఘటనపై దర్యాప్తు చేస్తామని పోలీసులు పేర్కొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలిగా డాక్టర్ శిల్ప

**హైదరాబాద్,జనవరి22వెలుతురు:** రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలిగా డాక్టర్ శిల్ప బాధ్యతలు చేపట్టారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం పదవి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీశ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్. ప్రకాశ్ రెడ్డితో పార్టీ నాయకులు అయోధ్యలో రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ట అయిన సందర్భంగా టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## భూములో దాచిపెట్టిన డబ్బు మాయం అంటూ ఫిర్యాదు

### క్షేమంగా ఉండడంతో ఊపిరిపీల్చుకున్న వృద్ధురాలు

**మహబూబాబాద్,జనవరి22వెలుతురు:** భూమిలో దాచిపెట్టిన డబ్బులు పోయాయని ఓ వృద్దురాలు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసింది. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్గు తండాకు చెందిన తమ్మిశెట్టి రంగమ్మ కిరాణం షాపు నడుపుకుంటు జీవిస్తున్నది. ఈ క్రమంలో తన వద్దనున్న రెండు లక్షలు ఇంట్లో పెడితే దొంగలు తీస్తారనే భయంతో ఇంటి ఆవరణంలో ప్లాస్టిక్ డబ్బాలో డబ్బును ఉంచి పాతి పెట్టింది. అనంతరం పని నిమిత్తం ఊరికి వెళ్లి వచ్చిన వృద్దురాలు పెట్టిన చోట డబ్బు వెతకగా లేకపోవడంతో నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఎస్ఐ ఉపేందర్ తన సిబ్బందితో కలిసి ఇంటి ఆవరణలో వెతకడంతో భూమిలో పాతిపెట్టి ఉన్న రెండు లక్షల నగదు దొరికాయి. దీంతో స్థానిక ఎంపీటీసీ కుమారి, సర్పంచ్ రమేష్ సమక్షంలో వృద్ధురాలికి అందించారు. అనంతరం డబ్బులు బ్యాంకులో దాచుకోవాలని ఎస్ఐ వృద్ధురాలికి సూచించారు.

## నేటినుంచి అయోధ్య దర్శనం

### సామాన్యులకు అందుబాటులో రామ్‌లల్లా

**అయోధ్య,జనవరి22వెలుతురు:** అయోధ్యలో సోమవారం ప్రాణ ప్రతిష్ఠ చేసుకున్న రామాలయంలో మంగళవారం నుంచి సామాన్య భక్తులకు ప్రవేశం లభించనున్నది. బాల రాముడి దర్శనం కోసం రోజూ వేలాదిమంది భక్తులు ఆలయాన్ని సందర్శించనున్నారు. శ్రీరాముడు జన్మించిన అయోధ్యలోని రామాలయం కోట్లాది మంది భక్తులకు అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ కృష్ణ శిలపై మలచని 51 అంగుళాల ఎత్తైన బాల రాముడి విగ్రహం చుట్టూ విష్ణుమూర్తి దశావతారాలతోపాటు హనుమతుడు, ప్రధాన హిందూ మత చిహ్నాలు కూడా ఉన్నాయి. ఆలయ దర్శన సమయాలను, హారతి సమయాలను శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు తన వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. దాని ప్రకారం దర్శన మసయాలు ఉదయం 7 గంటల నుంచి ఉదయం 11.30 వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఉన్నాయి. హారతి సమయాలఉదయం 6.30 గంటలకు జాగరణ హారతి, సాయంత్రం 7.30 గంటలకు సంధ్యా హారతి ఉంటాయి. హారతి కోసం ఉచిత పాసులను ఆఫ్‌లైన్‌తోపాటు ఆన్‌లైన్ ద్వారా పొందచ్చు. తగిన ప్రభుత్వ గుర్తింపు కార్డును చూపించి ఉచిత ఆఫ్‌లైన్ పాసులను తీర్థ క్షేత్ర క్యాంపు ఆఫీసు నుంచి పొందవచ్చు.

## ధరణిపై లోతుగా అధ్యయనం

### త్వరలోనే మధ్యంతర నివేదిక

### ధరణి కమిటీ సభ్యుడు రేమండ్ పీటర్

**హైదరాబాద్,జనవరి22వెలుతురు:** 'ధరణి'లో ఉన్న సమస్యలను అర్థం చేసుకుంటున్నామని.. త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ధరణి కమిటీ సభ్యుడు రేమండ్ పీటర్ తెలిపారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... 'ధరణి' లోసుగులపై చర్చిస్తున్నామని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన సమస్యలపై కొంతమంది కలెక్టర్లతో సమావేశం అవుతామన్నారు. మీ సేవలో ఉన్న సమస్యలు, అగ్రికల్చర్, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కూడా సమావేశం అవుతామని చెప్పారు. ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడానికి చాలా సమయం పడుతుందని అన్నారు. నివేదిక వచ్చాక ప్రభుత్వం 'ధరణి'పై స్పందిస్తుందని రేమండ్ పీటర్ తెలిపారు. 'ధరణి' కమిటీ సమస్యలను పరిష్కారం చేయదు.. మార్పులు, చేర్పులు, సలహాలు ఇస్తుందని ధరణి కమిటీ సభ్యులు సునీల్ తెలిపారు. ఇందులో ఉన్న ప్రాబెమ్స్ అన్నింటిని జిల్లా పరిధిలో పరిష్కరిస్తామని చెప్పారు. ధరణి ఒక్కటే సమస్య కాదని... ఇతర డిపార్ట్‌మెంట్ అధికారులతో కూడా చర్చించాలని అన్నారు. ప్రతి రాష్ట్రంలో భూముల వివరాలను కంప్యూటర్లలో రికార్డుల్లోకి ఎక్కించారన్నారు. 'ధరణి' సమస్యలపై చాలామంది కోర్టుకి వెళ్లారన్నారు. రైతుకు భూమి ఉండి..

రికార్డులో భూమిని నమోదు చేయకపోతే వారు చాలా ఇబ్బంది పడుతున్నారని సునీల్ చెప్పారు. మధ్యంతర కమిటీ నివేదిక ప్రభుత్వానికి ఇస్తుందని ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి అన్నారు. లక్షల మంది రైతులు భూమికి సంబంధించిన పాసు బుక్కులు లేకపోవడంతో వారికి లబ్ధి చేకూరడం లేదన్నారు. చట్టాల్లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రెండు, మూడు అంచెలుగా 'ధరణి' కమిటీ నిర్ణయాలు తీసుకుంటుందని కోదండరెడ్డి అన్నారు.

## భద్రాద్రిలో ప్రత్యేక పూజలు

**భద్రాద్రి కొత్తగూడెం,జనవరి22వెలుతురు:** అయోధ్యలో సోమవారం బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా భద్రాద్రి రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భద్రాద్రిలో పలు కార్యక్రమాలతో ప్రజలు పులకించారు. ఈ సందర్భంగా మామిడి తోరణాలు, వివిధ రకాల పూలతో ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దారు. నిత్య కళ్యాణ మండపంలో ఉదయం సీతారాములకు సువర్ణ పుష్పార్చన చేసిన అనంతరం.. సీతారాములను పట్టణ పురవీధుల్లో శోభాయాత్ర చేపట్టారు. శ్రీ రామ ప్రచార రథంతో శోభాయాత్ర.. సాయంత్రం సుందరకాండ దీపోత్సవం నిర్వహించారు. ఈ క్రమంలో రామాలయం భక్తులతో కిటకిటలాడింది. అయోధ్య రాముడి ప్రతిష్ఠ సందర్భంగా భద్రాద్రిలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు.. శోభాయాత్ర వంటి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## హామీలను అమలు చేయమంటే అసహనమా..

### ఇంకా విపక్షంలో ఉన్నట్లుగానే మాట్లాడుతున్న నేతలు

### మండిపడ్డ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి22వెలుతురు:** ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. అధికారంలోకి వస్తామని నమ్మకం లేక కాంగ్రెస్ నేతలు ఇష్టమొచ్చినట్టు హామీలు ఇచ్చారని మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ పార్టీపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. పూటకో తీరు మాట్లాడుతున్న ఆ పార్టీ విధానాలపై మండిపడ్డారు. అధికారంలో ఉన్నామన్న సోయి లేకుండా మాట్లాడుతున్న తీరుపై ఘాటుగా స్పందించారు. ఈ మేరకు సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో మట్లాడారు. ముఖ్యమంత్రి, మంత్రులు అధికారంలో ఉన్నామన్న సోయి తప్పి మాట్లాటం సిగ్గుచేటన్నారు. హామీల అమలును ప్రశ్నిస్తే వారికి అసహనం పెరుగుతున్నదని పేర్కొన్నారు. మా మీద కోపం ఉంటే తీర్చుకోండి. రాష్ట్రానికి నష్టం చేసే పనులు చేయొద్దని హితవు పలికారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి ఎప్పుడేం మాట్లాడుతారో ఆయనకు తెలియదని ఎద్దేవా చేశారు. నవంబర్ నుంచి విద్యుత్ బిల్లులు కట్టొద్దని కోమటి రెడ్డి చెప్పిన దాన్నే కేటీఆర్ చెప్పారు. కేటీఆర్ నిజం చెబితే కోమటి రెడ్డి చిన్నా పెద్దా లేకుండా మాట్లాడుతున్నారు. కోమటి రెడ్డిని కాంగ్రెస్‌లో కోవర్టు అని ఆ పార్టీ నేతలే అంటారని గుర్తు చేశారు. కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ అభ్యర్థి తన తమ్ముడికి ఓట్లేయమని చెప్పింది కోమటి రెడ్డి వెంకట రెడ్డి అన్నారు.బీఆర్ఎస్‌ను 39 ముక్కలు చేస్తా అంటున్నారు. కోమటి రెడ్డి తాత తరం కూడా కాదన్నారు. యూరియా కోసం రైతులు క్యూ లైన్లో చెప్పులు పెట్టే పాత రోజులు మళ్లీ వచ్చాయి. ముందు ఆ సమస్య పై దృష్టి పెట్టాలని హితవు పలికారు. రైతు బంధు ఇంకా రాక పోవడంపై అన్న దాతల్లో ఆందోళన ఉంది. అప్రకటిత కరెంటు కోతలు పెరిగి పోయాయి. కృష్ణా జలాల్లో తెలంగాణ కు అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిచింది పార్టీ లను చీల్చడానికి కాదని పేర్కొన్నారు. కేసీఆర్ వల్లే సాగర్‌లో నీళ్ల సమస్య వచ్చిందని మంత్రి కోమటిరెడ్డి అంటున్నడు. పాలన చేత కాకుంటే తప్పుకోవాలన్నారు. తప్పుడు మాటలు మాట్లాడడానికి కోమటి రెడ్డికి కొంచమైనా సిగ్గుండాలని ఘాటుగా విమర్శించారు. నిరసనలకు మేము తొందర పడటం లేదు. ప్రజలే సమస్యల పై రోడ్ల పైకి వస్తారు.

## కాంగ్రెస్ డ్రామాలు చూస్తున్నారు

### మేమేమీ తొందరపడడం లేదు

### అనేకసార్లు పడిలేచిన అనుభవం మాది

### మాజీమంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జనవరి22వెలుతురు:** కాంగ్రెస్ డ్రామాలను ప్రజలు చూస్తున్నారని బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్లమెంట్ సమీక్షలు అద్భుతంగా జరిగాయని.. 125గంటలు సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. కేడర్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నామని.. అందరి సూచనలు స్వీకరించామని చెప్పారు. పార్టీ పుట్టినప్పటి నుంచి అనేకసార్లు పడిలేచామని.. ఇప్పుడు కూడా శాశ్వతంగా పడిపోలేదన్నారు. ఈ ఓటమి తమను కుంగదీయదన్నారు. అధికార పార్టీకి తమకు కేవలం 4లక్షల తేడా మాత్రమే వచ్చాయని..దీనికే అధికారంలో ఉన్న వారు అవహేళనగా మాట్లాడటం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తిరిగి పుంజుకుంటామని స్పష్టం చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తామని... ఆ తేదీలను కేసీఆర్ ఖరారు చేస్తారని తెలిపారు. నిందలు వేస్తున్నారు తప్పా.. ఎలా అమలు చేస్తారో చెప్పడం లేదన్నారు. 420 హామీల అమలు కోసం క్షేత్ర స్థాయిలో పోరాటాలు చేస్తామన్నారు. రెండు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌కు దక్కేలా కేంద్రం సహకరించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలను ఎండ కడతామని హెచ్చరించారు. తాము తొందర పడటం లేదని.. కాంగ్రెస్ నేతలే ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజల నుంచి వచ్చే స్పందన వరకు తాము సంయమనంతో ఉంటామని నిరంజన్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిలు బీఆర్ఎస్‌ను బొంద పెడతామని, ముక్కలు చేస్తామని అంటున్నారని.. వారు మాట్లాడిన మాటలను ఖండిస్తున్నానని బీఆర్ఎస్ నేత మధుసూదనాచారి అన్నారు. గతంలో ఇలాంటి ప్రేలాపనలు చేసిన వారు చాలామంది ఉన్నారని.. చీల్చాలి అనుకున్న నేతలు అంతర్ధానం అయి పోయారని విమర్శించారు. ఇలాంటి మాటలు మాట్లాడడానికి వారికి ఇంగితం ఉండాలని చెప్పారు. సీఎం స్థాయి వ్యక్తి కేటీఆర్, హరీష్ రావును బిల్లా రంగాలు అంటూ పరిణతి లేని మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఉఫ్ అని ఊదితే పొయే పార్టీ కాదన్నారు.2030 నాటికి 40లక్షల కోట్ల ఆర్థిక శక్తిగా తెలంగాణను తయారు చేస్తామన్నారని.. ఇది సాధ్యమేనా అని ప్రశ్నించారు.

## ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి: కోమటిరెడ్డి

**నల్లగొండ,జనవరి22వెలుతురు:** ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరించాలని రోడ్లు, భవనాల శాఖ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను మంత్రికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలప్రతి సమస్యను కూలంకషంగా విని పరిష్కరించాలని కలెక్టర్‌కు సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు.

## అంతా అయోధ్యే!

(మొదటి పేజీ తరువాయి)

భజనలు చేశారు. భక్తి గీతాలు ఆలపించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శోభాయాత్రల్లో జై శ్రీరామ్ నినాదాలు హోరెత్తాయి. ఎక్కడికక్కడ అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. కాషాయ జెండాలు పట్టుకొని ర్యాలీలు నిర్వహించారు. ఇళ్లల్లో పిండి వంటలు, స్వీట్లు చేసుకున్నారు. సాయంత్రం దీపాలు వెలిగించారు. పటాకులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. హైదరాబాద్‌లో ఉత్సవ శోభ మరింత కనిపించింది. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని టీవీలో వీక్షించారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సోమవారం రాజ్‌భవన్‌లో ప్రత్యేకంగా శ్రీరాముడి పూజా కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ తమిళిసై రామనామ కీర్తనలు, భజనలు ఆలపించారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని తమిళిసై టీవీలో తిలకించారు. రామ మందిర నిర్మాణం దేశంలోని హిందువుల చిరాకాల కోరిక అని, బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సంతోషకరమని, ఇందుకు 500 ఏళ్లు ఎదురుచూశామని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు.

**స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో**

ముచ్చింతల్‌లో స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన రాములోరి కల్యాణోత్సవంలో వెంకయ్య, హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మిజోరం గవర్నర్ హరిబాబు పాల్గొన్నారు. దేశమంతా రామ నామస్మరణతో మార్మోగిపోతోందని.. 500 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు, త్యాగలు చేసి మందిరాన్ని నిర్మించుకున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో, జనరల్ బజార్‌లో సికింద్రాబాద్ కట్‌పీస్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, సికింద్రాబాద్ క్లాత్ మార్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పఠనం, తులసి అర్చనలో.. హైదరాబాద్ నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ప్రాణప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని వీహెచ్‌పీ రాష్ట్ర కార్యాలయంలో, అడిక్‌మెట్‌లోని వీరాంజనేయస్వామి దేవాలయంలో హరియాణ గవర్నర్ దత్తాత్రేయ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం జరగాలనే వందకోట్ల భక్తుల చిరకాల వాంఛను ప్రధాని మోదీ సాకారం చేశారని, ఆయన కారణజన్ముడని ఆయన అన్నారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ నిర్వహిస్తున్న సమయంలో భద్రాద్రి క్షేత్రం రామనామ స్మరణతో మార్మోగింది. అర్చకులు శ్రీ సీతారామచంద్రస్వామి మూర్తులకు సవర్ణ పుష్పార్చన నిర్వహించారు.శ్రీరామ రథంతో శోభా యాత్ర నిర్వహించారు. రాత్రి వరకు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. సంక్షేప రామాయణ హవనం, సుందరాకాండ పారాయణం నిర్వహించారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం జరిగింది. మాజీ ఎంపీ వీహెచ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డిలు రామయ్యను దర్శించుకున్నారు. భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్‌లో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో కరసేవకులను సన్మానించారు.

## మళ్లీ టీఆర్ఎస్?

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తల సూచనలను ముఖ్య నాయకులు ఏ రోజుకా రోజు కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. వీటిలో.. అధికారంలో ఉండగా కార్యకర్తలకు ఎమ్మెల్యేల వేధింపులు, విస్మరించడం వంటివాటిని గులాబీ బాస్ సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. అభ్యర్థులను ఓడించిన నాయకులు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డవారిపై వేటు వేయాలని కార్యకర్తలు చేసిన డిమాండ్లపై కేసీఆర్ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీల ఏర్పాటు పైనా కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు. కాగా, ఉద్యమ పార్టీగా ప్రారంభమైన టీఆర్ఎసను.. బీఆర్ఎసగా ఎందుకు మార్చారని దాదాపు అన్ని లోక్ సభ నియోజకవర్గాల కార్యకర్తలు సమీక్షల సందర్భంగా ప్రశ్నించారు. ప్రజలకు దూరం కావడానికి ఇది కూడా ఓ కారణమని కొందరు అభిప్రాయపడ్డారు. మళ్లీ టీఆర్ఎసగా మారిస్తేనే బతికి బట్టకడతామని స్పష్టం చేశారు. దీనిని కేసీఆర్ దృష్టికి తీసుకువెళతామని కేటీఆర్, హరీష్ సహా ముఖ్య నేతలు పేర్కొన్నారు. కాగా, పార్లమెంటు ఎన్నికల్లో ఆశించినట్లు ఫలితాలు దక్కితే బీఆర్ఎసగానే కొనసాగించాలని లేదంటే టీఆర్ఎసగా మార్చాలని పేరు మార్పుపై మరో వాదన కూడా వినిపిస్తోంది. మరోవైపు చేవెళ్ల, కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించారు. మిగిలిన స్థానాలపై త్వరలో స్పష్టత రానుంది.

పనిచేసేవారికి ఇకనైనా ప్రాధాన్యమివ్వాలని, క్షేత్రస్థాయి పరిస్థితులు గుర్తించి.. పార్టీని పటిష్టం చేయాలని పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు సమీక్ష సమావేశాల్లో కోరారు. "కొందరు ఎమ్మెల్యేలు ఎన్నికలప్పుడు తప్ప.. అధికారంలో ఉన్న పదేళ్లు చిన్నచూపు చూశారు. పార్టీ పెద్దలకు చెప్పుకునే చాన్స్ దక్కలేదు. గెలుపునకు కష్టపడినవారిని విస్మరించి ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇవ్వడం ఏం పద్ధతి..? గ్రూపులతో కేడర్‌కు లీడర్‌కు మధ్య దూరం పెరిగింది" అంటూ కేటీఆర్, హరీశ్ ముందే ముఖ్య కార్యకర్తలు తేల్చిచెప్పారు. ఉద్యమకారులకు గుర్తింపే లేదని, ఉద్యమ ద్రోహులకు పదవులు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ఇలాంటి సమీక్షలు ఎప్పుడో చేయాల్సిందని అభిప్రాయపడ్డారు. సంస్థాగత పటిష్ఠంపై అధిష్ఠానం ఏమాత్రం దృష్టిపెట్టలేదని.. గ్రామ, మండల, జిల్లా కమిటీల నియామకంలో విఫలమైందని నిందించినట్లు తెలిసింది. కాగా, ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ స్థానాలవారీ సమావేశాలు నిర్వహిస్తామని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తమ ఓట్లు పద్ధతిగా కాంగ్రెసకు మళ్లించి ఆ పార్టీ గెలుపునకు సహకరించిందని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో కూడా అవి రెండూ కల్సిన బీఆర్ఎసను ఎదుర్కోనున్నాయని, ఈ కుట్రను కార్యకర్తలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పేరిట కేసీఆర్ దేశవ్యాప్తంగా తిరిగితే బలోపేతం అవుతారన్న భయంతోనే మోదీ కాంగ్రెసకు సహకరించారన్నారు. రాహుల్ కంటే కేసీఆర్‌ను ఎదుర్కోవడం కష్టమని మోదీ తెలంగాణలో కాంగ్రెసకు అండగా ఉన్నారని ఆరోపించారు.

## రాహుల్ జోడోయాత్రకు బ్రేకులు

(మొదటి పేజీ తరువాయి)

అసోం సర్కారుపై మండిపడ్డారు. 'నేను ఆలయ దర్శనానికి వెళ్తున్నాను. సమస్యలు సృష్టించడానికి రాలేదు. నేనేం నేరం చేశానని అడ్డుకున్నారు? ఆలయాన్ని ఎవరెవరు సందర్శించాలన్నది మోదీ నిర్ణయిస్తున్నారు' అని మండిపడ్డారు. కాగా సోమవారం అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఉన్న నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు వరకు ఆలయ సందర్శనకు రాహుల్‌ను అనుమతించబోమని మేనేజింగ్ కమిటీ ఆదివారం ప్రకటించింది. ఆ తర్వాత దర్శించుకోవచ్చునని సూచించింది. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కూడా రాహుల్‌కు ఇదే విషయం సూచించచారు.

**మణిపూర్ చేరుకున్న కేంద్ర బృందం**

మణిపూర్‌లో మళ్లీ హింసాత్మక ఘటనల నేపథ్యంలో పరిస్థితి అంచనాకు కేంద్ర హెూం శాఖ సలహాదారు, నాగా శాంతి చర్చల దూత ఎ.కె.మిశ్ర, ఢిల్లీలోని ఎస్ఐబీ జాయింట్ డైరెక్టర్ మన్‌దీప్ సింగ్ టులి, ఇంఫాల్‌లోని ఎస్ఐబీ జాయింట్ డైరెక్టర్ రాజేష్ కుంబ్లేలతో కూడిన కేంద్ర బృందం ఇంఫాల్ చేరుకుంది. ఈ బృందం తొలుత మెయిటీ సోషియో కల్చరల్ ఆర్గనైజేషన్ అయిన ఆరంబాయ్ టాంగోల్‌తో సమావేశమయింది. మిగిలిన జాతుల ప్రతినిధులతోనూ భేటీ కానుంది.

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా రిటైర్డ్ డీజీపీ!

(మొదటి పేజీ తరువాయి)

దీంతో నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో టీఎసపీఎస్సీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి యూపీఎస్సీ చైర్మన్‌ను కలిసి చర్చించారు. అధికారులు కేరళవంటి రాష్ట్రాలకు వెళ్లి అక్కడి వ్యవస్థను పరిశీలించారు.

**గ్రూపు-4 పోస్టుల భవిష్యత్తు ఏమిటి?**

గ్రూపు-4పోస్టుల విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం కీలకంకానుంది. సుమారు 8,039 గ్రూపు-4 పోస్టు ల భర్తీకి ఇప్పటికే పరీక్షలు జరిగాయి. జూలై 1న నిర్వహించిన ఈ పరీక్షకు అక్టోబరులో తుది కీని విడుదల చేశారు. ఇప్పటి వరకు ఫలితాలు ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారిపోయింది. దాంతో ఈ పోస్టుల భర్తీ విషయంలో కొత్త ప్రభుత్వ నిర్ణయం కోసం అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు.



# భక్తులందరికీ అన్న ప్రసాదం

## గౌడ్ హాస్టల్‌లో శ్రీ రాముని యొక్క ప్రాణప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారం

**హైదరాబాద్ వెలుతురు జనవరి 22:** సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 8, గౌడ్ హాస్టల్ దగ్గర ఉన్న మూడు గుడిలలో శ్రీ రాముని యొక్క ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో చూడడం జరిగింది. అనంతరం శ్రీరాముని ఆర్తి చేసి భక్తులందరికీ అన్న ప్రసాదం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అభిమాత్మగా డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, మరియు భారీ ఎత్తున రామ భక్తులు మరియు ప్రజలు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ నినాదాలతో ప్రాంతం మొత్తం దద్దరిల్లింది.

# సర్పంచ్‌ల పదవీ కాలం పొడిగించాలి

**హైదరాబాద్ వెలుతురు జనవరి 22:** సోమవారం రోజున హైదరాబాద్‌లో సర్పంచ్‌ల సమస్యలపై రాష్ట్ర సర్పంచ్ ల కమిటీ మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన సర్పంచ్ లు అందరు స్టేట్ ఫైనాన్స్ కమిషన్ స్మిత సభర్వాల్ గారిని కలిసి సర్పంచ్ లకు 6 నెలలు పదవీకాలం పొడగించమని మరియు 16 నెలల ఎస్ ఎఫ్ సి పెండింగ్ బిల్లు లను గ్రామపంచాయితీ లకు రిలీజ్ చేయలని ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ గారికి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, కమిటీ సభ్యులు స్టేట్ సర్పంచ్ ల వ్యవస్థాపక అధ్యక్షుడు భుమన్న యాదవ్,





రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ మహిళా అధ్యక్షురాలు, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జూలూరి ధనలక్ష్మి బాల్ నారాయణా గౌడ్, స్టేట్ జనరల్ సెక్రెటరీ బిర్ల శంకర్ మరియు అదికార ప్రతినిధి పాండు గౌడ్, మహేందర్ రెడ్డి గారు మరియు మరి కొందరు సర్పంచ్ లు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా శ్రీరాముని ప్రతిష్టాపన

**తుర్కయంజాల్ వెలుతురు జనవరి 22:** సోమవారం రోజున అయోధ్యలో జరిగిన శ్రీరామచంద్రుని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి తుర్కయంజాల్ మున్సిపాలిటీ యంజాల్ గ్రామమున శ్రీరామ్ నగర్ కాలనీలో రామాలయం గుడిలో గుడి అలంకరణతో దీపాలంకరణలతో రెండు వేల పైచిలుకు



భక్తులు ఎల్ఈడి టీవీ అరేంజ్ చేసి భక్తులందరూ అయోధ్యలో జరిగిన శ్రీరామచంద్రుని ప్రాణ ప్రతిష్ట భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమాన్ని అందరూ కనులారా వీక్షించారు ప్రతిష్టాపన అయిన తర్వాత గుళ్లో రాముని దర్శించుకుని అందరూ భోజన కార్యక్రమాలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందినారు ఇంత పెద్ద కార్యక్రమాన్ని ముందు నిలిచి జయప్రదం చేసిన మహిళలకు పురుషులకు భక్తులకు అందరికీ ధన్యవాదాలు తెలిపిన తూళ్ళ నర్సింహా గౌడ్ అధ్యక్షులు బిజెపి తుర్కయంజాల్ మున్సిపాలిటీ.



**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 22:** ఇబ్రహీంపట్నం మండలం, ఉప్పర్ గూడ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర శ్రీ రామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బోసుపల్లి ప్రతాప్, గ్రామ దేవాలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ నారాయణఖేడ్ ఇంచార్జీ సంగప్ప



**నారాయణఖేడ్ వెలుతురు జనవరి 22:** అయోధ్య రామ జన్మభూమి దేవాలయంలో శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా బీజేపీ నారాయణఖేడ్ ఇంచార్జీ జెనవాడే సంగప్ప పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్ ముస్తాపురే తో కలిసి స్థానికంగా పలు దేవాలయాల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నారాయణఖేడ్ లోని చారిత్రక రామ్ మందిరంలో జరిగిన ప్రత్యేక సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం నెహ్రూ నగర్ హనుమాన్ దేవాలయం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీన్ ద్వారా అయోధ్య లో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట లైవ్ ను వీక్షించారు. తర్వాత బోరంచ, ఛౌకన్ పల్లీ లో శ్రీ రాముడి కి పూజలు చేశారు. రాత్రి తన స్వగృహంలో జ్యోతి వెలిగించి దీపావళి సంబరాలు నిర్వహించారు.





# రామ స్మరణతో హోరెత్తిన రాచకొండ మైలారం

**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 22:** సోమవారం రోజున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాచకొండ మైలారం (దండుమైలారం) శివాలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం మరియు అయోధ్యలో జరిగిన బాలరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని రాచకొండ మైలారం. వ్యవసాయ ప్రాథమిక సంఘం మాజీ చైర్మన్, దండు మైలారం మాజీ సర్పంచ్ తాడూరి భారతమ్మ జనార్దన్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. శివాలయంలో శ్లోక స్కూల్ చైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని, ప్రాణప్రతిష్ట మహోత్సవాన్ని వీక్షించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిట్టు శ్రీశైలం, దండు మైలారం గ్రామ సర్పంచ్ రమణమోని మల్లేశ్వరి జంగయ్య



ముదిరాజ్, దండు మైలారం ఎంపీటీసీ..1 ఈదులకంటి అరుణ చంద్ర గౌడ్, దండు మైలారం మాజీ సర్పంచ్ నిట్టు నరసింహ, దండు మైలారం ఎంపీటీసీ 2, శ్రీమతి శ్రీ పిట్టల అనసూయ సీతయ్య ముదిరాజ్, రాచకొండ మైలారం ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ శ్రీ పొట్టి రాములు, బిజెపి జిల్లా నాయకులు ఈదులకంటి రామస్వామి గౌడ్, ప్రభాకర్ దండు, తుంకోజి సాయికుమార్ చారి, శ్రీదేవి, మండల కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుండ్ల శ్రీకాంత్ రెడ్డి గ్రామ బూత్ అధ్యక్షులు జంగం వెంకట్ రెడ్డి, చింతల కృష్ణ ముదిరాజ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పోకలకార్ హరి నారాయణ జి, బిఆర్ఎస్ నాయకులు గుండ్ల కృష్ణారెడ్డి, మంగ ఐలేష్, బిజెపి నాయకులు ఉదారి శివకుమార్, మల్లికార్జున్ చారి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## శ్రీ అయోధ్య రామ మందిరం ప్రతిష్టాపన శుభ సందర్భంగా శ్రీ రామ సాయి, శ్రీ పంచముఖ

# ఆంజనేయ స్వామి దేవాలయంలో అంగరంగా వైభవంగా కార్యక్రమాలు

**ప్రత్యేక పూజా, రామ కీర్తనలు, భజనకార్యక్రమాలు..రామభక్తులతో కిటకిటలాడిన దేవాలయ ప్రాంగణం..**

**రాముని విగ్రహ ప్రాణప్రతిష్ట ముహూర్తానికి మోగిన బాణాసంచా ..**

**నేటితోఐదు శతాబ్దాల హిందూ సమాజ చిరకాల వాంఛ నెరవేరింది...**

**కరీంనగర్ వెలుతురు జనవరి 22:** అయోధ్యలో రామ మందిర ప్రతిష్టాపన, శ్రీరాముని విగ్రహప్రాణ ప్రతిష్ట శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగర పాలక సంస్థ ఎనిమిదవ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ రామ సాయి శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా వేడుకలు జరిగాయి. శ్రీ తిరునగిరి చక్రధర్ స్వామి, వేద పండితులు అధ్వర్యంలో ఆలయంలో కొలువుదీరిన శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి కి ప్రత్యేక అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

రామ కీర్తనలు, భజనలతో, జైశ్రీరామ్, అయోధ్య రామ్‌కి జై నామస్మరణలతో, రామ భక్తులతో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట ముహూర్తానికి దేవాలయ ఆవరణ బాణాసంచా మోతలతో దద్దరిల్లింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం కోసం గత ఐదు శతాబ్దాలుగా యావత్ హిందూ సమాజం ఎదురు చూసిందని , నేటి బాల రాముని విగ్ర ప్రాణ ప్రతిష్టతో హిందూ ప్రజల రామ భక్తుల చిరకాల స్వప్నం, వాంఛ నెరవేరడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీ పిలుపుమేరకు లోగడ దేవాలయాన్ని శుద్ధిచేసి అయోధ్య రామనీ విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుక కోసం దేవాలయా న్నీ విద్యుత్ దీపాలతో , సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని ఆలయ నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి వేడుకల్లో శ్రీరామ సాయి శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర, సిరిపురం శ్రీనివాస్, సల్ల మల్లేశం, బైరి లక్ష్మయ్య, బూట్ల కర్ణాకర్, మృత్యుంజయం, సుధాకర్ రెడ్డి, దుర్శెట్టి సంపత్, చిందం అంజి, అక్షయ్, బన్నీ, ప్రశాంత్, వినయ్ లతో పాటు భారీగా మహిళా భక్తులు పాల్గొన్నారు.

## కమ్మగూడ గ్రామంలో అంగరంగ వైభవంగా

# అయోధ్య బాల రామ ప్రాణప్రతిష్ట మహోత్సవం

**కమ్మగూడ గ్రామం వెలుతురు జనవరి 22:** శ్రీ శ్రీ అయోధ్య సీతారామచంద్రస్వామి వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగిన శుభ సందర్భంగా లక్ష్మీ నగర్ కాలనీలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయము నందు స్వామివారికి అభిషేకము మరియు గిరిజనుల సాంప్రదాయం ప్రకారం శ్రీరామ బోగ్ బండారు కార్యక్రమం చేయడం జరిగినది ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రమావత్ కళ్యాణ్ నాయక్, కాలనీ అధ్యక్షులు ఇంద్రావత్ దశరథ్ నాయక్, సుందరయ్య నగర్ కాలనీ అధ్యక్షులు బోడియ నాయక్, దేవాలయ కమిటీ అధ్యక్షులు రమావత్ రాకేష్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు బీసీ కుల సంఘల ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వడ్డగోని అంజయ్య గౌడ్, సురేష్ నాయక్, శంకర్ నాయక్ శ్రీను నాయక్, యువజన విభాగం అధ్యక్షులు సుమన్ నాయక్, మహేష్, నరేష్, సురేష్, దత్తు, సాగర్, వంశి కాలనీ పెద్దలు, యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# సంపాదకీయం..

## అయోధ్య చరిత్ర ... ఓ సువర్ణాధ్యాయం!

రామనామంతో అయోధ్య మార్మోగింది. ప్రపంచమంతా పులకించింది. రామ ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగవైభవంగా సాగింది. నభూతో..నభవిష్యత్ అన్నట్లుగా రామరాజ్యానికి అంకురార్పణ జరిగింది. దేశమంతా రామనామజపం చేస్తునన పుణ్యకాలంలో.. అయోధ్యలో అపూర్వ ఘట్టం అవిష్కృతం అయ్యింది. వేదోక్తంగా అయోధ్య రాముడికి ప్రధాని మోడీ చేతులమీదుగా ప్రాణప్రతిష్ఠాపన జరిగింది. వందల ఏళ్ల కలను సాకారం చేయగా..ఈ తరం అద్భుత అవకాశాన్ని వీక్షించారు. 2025 జనవరి 22 చరిత్రలో సువర్ణాధ్యాయంతో మిగిలిపోనుంది. దేశ చరిత్రలో అయోధ్య..అంటే జనవరి ఒక చారిత్రక ఘట్టంగా నిలవనుంది. ఆగస్ట్ 15ను మించి చిత్రలో లిఖితం కానుంది. భవ్య,దివ్య రామమందిర నిర్మాణంతో పాటు..ప్రాణప్రతిష్ఠతో వందల ఏళ్ల దుర్మార్గానికి చరమగీతం పాడినట్లు అయ్యింది. ప్రాణప్రతిష్ట విజయవంతం కానుండడంతో ఇక ప్రజలంతా అయోధ్య రాముడి దర్శనం చేసుకునే వీలు కలిగింది. ఈ క్రమంలో అయోధ్య కోసం అమరులైన ఎందరో సాధువులు, సంతుల, కరసేవకులు వారి జీవితాలు ధన్యం అయ్యాని భావించాలి. వారిని మనమంతా నిరంతరం స్మరించుకోవాలి. మొత్తంగా ఇప్పుడు వందల ఏళ్ల కల సాకారమయ్యింది. అయోధ్యలో రామయ్యకు దివ్యమైన భవ్యమైన మందిరం కట్టడం ద్వారా ముష్కర దాడులకు సమాధానం చెప్పగలిగాం. 500 ఏళ్ల పోరాటంలో అయోధ్య ఒక విజయ చిహ్నంగా నిలిచిపోగలదు. అయోధ్య ప్రాణప్రతిష్ఠ దివ్య ముహూర్తం 84 సెకండ్లపాటు కొనసాగింది. మధ్యాహ్నం 12:29:03 గంటల నుంచి 12:30:35 వరకు కొనసాగింది. ఈ సమయంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఎన్నాళ్లో వేచిన జనహృదయం ఉప్పొంగేలా ..రామభక్తులంతా ఆ బాలరాముని దర్శనం కోసం తపిస్తున్న కల సాకారమయ్యింది. అల సాకేతపురిలో జన్మించి.. సరయూ నది ఒడ్డున ఆటలాడి.. తండ్రిమాట జవదాటని పితృవాక్య పరిపాలకుడిగా ఎదిగి.. ప్రజా హృదయ సామ్రాట్టుగా విరాజిల్లుతున్న ఆదర్శ పురుషుడు, అవతారమూర్తి ప్రాణప్రతిష్ఠ సుముహూర్తం అంతా అనుకున్నట్లుగా పూర్తి కావడం భారీతీయులకు గర్వకారణం. బాలరాముడి నేత్రోన్మీలనాన్ని తిలకించిన జనం పులకరించారు. మరపురాని ఈ వేడుకలను కనులారా వీక్షించేందుకు.. సంబరాల్లో ప్రత్యక్షంగా పాలుపంచుకుని ఆ జ్ఞాపకాలను మనసు పొరల్లో దాచుకునేందుకు.. దేశం నలుమూలల నుంచి తరలి వచ్చి భక్తులతో అయోధ్యాపుర వీధులన్నీ నిండి పోయాయి. లౌడ్ స్పీకర్లలో వినిపించే రాముడి పాటలతో.. రామయ్య భజనలతో మారుమోగాయి!! రెపరెపలాడుతూ ఎగిరే రామ ధ్వజాలతో.. రామనామ సంకీర్తన చేసే సాధుసంతులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందడి నడుమ.. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు అభిజిత్ లగ్నంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మొదలు అయ్యింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో పాల్గొని రాముడి విగ్రహం కళ్లకు కట్టిన పుసుపు వస్త్రాన్ని తొలగించి తొలి దర్శనం అందుకున్నారు. మొత్తంగా అయోధ్య ఘట్టం భారతీయ సంస్కృతీ సంప్రదయాలకు చిరునామాగా నిలవనుంది. వేలాది మంది బలిదానాలకు సమాధానం దక్కింది. దాదాపు 500 ఏళ్ల కల సాకారం అయ్యింది. ఈ ఉద్విగ్న ఘట్టంలో ప్రజలంతా మమేకం కావడం..ప్రపంచ వ్యాప్తంగా రామనినాదం మార్మోగం మరువలేని అనుభూతి కానుంది. అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ అత్యంత వైభవంగా సాగింది. ఈ అద్భుతమైన, అరుదైన ఘట్టాన్ని చూసేందుకు, శ్రీరాముడి ఆశీస్సులు పొందేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు సహా రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులతో పాటు దేశ నలుమూలల నుంచి భక్త జనులు అయోధ్యకు తరలి వచ్చారు. గత పది రోజులుగా అయోధ్యలో ప్రాణప్రతిష్మాపన క్రతువులను వేదోక్తంగా నిర్వహించారు. అయోధ్యకు వెళ్లలేక, ఈ అద్భుత క్షణాలను నేరుగా ఆస్వాదించలేకపోతున్నా మని భావించిన కోట్లాది రామ భక్తులు టీవీల ముందు అఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించారు. ఈ మొత్తం వ్యవహారంలో అంలే గత దశాబ్ద కాలంలో ప్రధాని మోడీ తీసుకున్న చొరవ, సుప్రీం తీర్పు, దేశవ్యాప్తంగా ప్రజల మద్దతు కారణంగా అయోధ్య వ్యవహారం కొలిక్కి వచ్చింది. ఇందులో రాజకీయం లేదు. రాజకీయ జోక్యం లేకుంటే అయోధ్య పరిష్కారం అయ్యేది కాదు. ఈ మాత్రం జ్ఞానం లేని కాంగ్రెస్‌తో పాటు, విపక్ష నేతలు దీనిని రాజకీయం చేసి అభాసు పాలయ్యారు. ప్రజలతో కలసి నడవాలన్న జ్ఞానాన్ని పొందలేదు. రామమందిరం ప్రతిష్ఠా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో దాదాపు 2 గంటల పాటు మంగళ ధ్వనులు ప్రతిధ్వనించాయి. దీనికోసం భారతీయ సంప్రదాయానికి చెందిన ఘటం (ఏపీ), మృదంగం, నాదస్వరం (తమిళనాడు), వీణ (కర్ణాటక) తదితర 50 రకాల సంప్రదాయ సంగీత వాయిద్యాలను సిద్ధం చేశారు. 22న ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. దాదాపు 70 సంవత్సరాల పాటు ఒక గుడారానికి పరిమితమై అక్కడే పూజలందు కుంటున్న పాత రామ్ లల్లా... 21న రాత్రి శయన హారతి అనంతరం 22న సోమవారం కొత్త ఆలయంలో మేల్కొన్నారు. ఆదివారం రాత్రి హారతి తర్వాత పాత విగ్రహాన్ని నూతనంగా నిర్మించిన రామమందిరంలోకి తరలించారు. అలాగే లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు, స్వామి హనుమ విగ్రహాలను కొత్త ఆలయంలోకి తీసుకెళ్లారు. దశాబ్దాల అనంతరం ఈ నెల 20, 21వ తేదీల్లో పాత ఆలయం మూసి ఉండటంతో భక్తులకు వరుసగా రెండు రోజుల పాటు రామ్ లల్లా దర్శనం లభించలేదు. ఇప్పుడు వారందరికీ ఆయన కొత్త మందిరంలో దర్శన భాగ్యం కలిగించనున్నారు. కొత్తగా ప్రతిష్ఠించే బాల రాముడి విగ్రహం ముందు భాగంలోనే.. ఈ విగ్రహాలను కూడా ఉంచుతారు. రామ్‌లల్లా పాత విగ్రహం ఎత్తు కేవలం ఆరు అంగుళాలు మాత్రమే కాగా, మిగిలిన విగ్రహాలు అంతకంటే చిన్నవి. ఈ నేపథ్యంలోనే.. పెద్ద విగ్రహాన్ని తయారు చేయించాలని ట్రస్టు నిర్ణయించింది. బాల రాముడి ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని సోమవారం (22న) సాయంత్రం అయోధ్య నగరాన్ని 10లక్షల మట్టి దీపాలు వెలిగించారు. నగరంలోని 100 ఆలయాలతో పాటు ఇతర ప్రధాన కూడళ్లను దీపాలతో అలంకరిస్తామని ట్రస్టు అధికారులు వెల్లడించారు. ఇక.. అయోధ్యలోని రామమందిరం లో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠకు సంబంధించిన పూజా క్రతువుల్లో 121మంది ఆచార్యులు పాల్గొన్నారు.



### ఇంటింటా రామనామం - జగమంతా రామమయం

- శ్రీతేజ కలం

చూడ చక్కని రూపం
చుక్కలలో కాన తేజం !!

ఆ జీవితమే జీవన మార్గం
తరతరాల సద్గుణ చరితం !!

మరపుకురాని ఆ రఘువంశం
మనసు పరవశించగ రామనామం !!

తండ్రి మాటకై నిలబడి వనవాసం
ఏకం చేయ చేసిన అశ్వమేధయాగం !!

మళ్ళీ మళ్ళీ వినాలనిపించే రామాయణం
అధర్మం ఎదురయిన ఎదురేలేని రామబాణం !!!



- శశికాంత్ మెంచు
(91)789-316-9944

## కిస్సింజర్ జైత్రయాత్రకు భారత్ కళ్ళెం

20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన, వివాదాస్పద దౌత్యవేత్తలలో ఒకరుగా పేరొందిన హెన్రీ కిస్సింజర్ 100 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇద్దరు అమెరికా అధ్యక్షుల వద్ద జాతీయ భద్రత సలహాదారునిగా, విదేశాంగ కార్యదర్శిగా- మొదటిసారిగా రెండు పదవులలో పని చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందిన ఆయన అమెరికా విదేశాంగ విధానాన్ని మలచడంలోనే కాకుండా, రాజకీయ విధానాలలో సహితం దశాబ్దాల పాటు విశేషమైన ప్రభావం చూపారు. 1977లో ప్రభుత్వాన్ని విడిచిపెట్టిన తర్వాత కూడా చాలా కాలం వరకు విదేశాంగ విధాన సమస్యలపై ప్రముఖ స్వరంగా గుర్తింపు పొందారు. 1990వ దశకం చివరి వరకు కూడా అమెరికా అధ్యక్షులు, ప్రముఖులు అంతర్జాతీయ వ్యవహారాలపై ఆయన సలహాల కోసం చూస్తూండేవారు.

అలెగ్జాండర్ ది గ్రేట్ తన సైన్యంతో తూర్పు వైపు జైత్రయాత్ర ద్వారా ప్రపంచాన్ని జయించాలనే చరిత్రాత్మక ప్రయత్నాన్ని సింధు ఒడ్డున భారతీయులు అడ్డుకున్న విధంగా ప్రచ్ఛన్నయుద్ధం హయాంలో అమెరికా దౌత్య జైత్రయాత్రను తిరుగులేని విధంగా మలచిన హెన్రీ కిస్సింజర్ చేసిన ప్రయత్నాలకు యమునా నది తీరంలో నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ గర్వభంగం కలిగించారని చెప్పవచ్చు.

వాషింగ్టన్ రౌడీ దౌత్యాన్ని ధిక్కరిస్తూ, ప్రపంచ పటంలో బంగ్లాదేశ్ ఒక కొత్త దేశంగా ఆవిర్భవించడానికి 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధం ద్వారా ఇందిరా గాంధీ కారణమైనప్పుడు ఆమెను అడ్డుకొనేందుకు అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ప్రతినిధిగా కిస్సింజర్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జనరల్ సామ్ మానెక్షా నేతృత్వంలోని భారత సైన్యం దీటుగా నిలబడడంతో పాకిస్తాన్ నియంత పాలకునికి మద్దతుగా అమెరికా చేసిన బెదిరింపులు భారత్ ముందు పనిచేయలేదు.

ఢిల్లీలో అప్పట్లో ప్రసిద్ధి చెందిన జోక్‌పాకిస్తాన్, చైనాలను ఉపయోగించుకొని బంగ్లాదేశ్ విముక్తి చేయకుండా భారత్‌ను కట్టడి చేయాలని చేసిన ప్రయత్నాలు విఫలమైన మూడేళ్లకు 1974లో భారత్‌లో కిస్సింజర్ పర్యటించారు. ఆ సందర్భంగా ఢిల్లీ వర్గాలలో ఒక జోక్ ప్రసిద్ధి చెందింది. కిస్సింజర్ ఇజ్రాయెల్‌ను సందర్శించగా ఒక సూట్ లెంగ్త్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇది చాలా చిన్నదని టెల్ అవీవ్ టైలర్లు పెదవి విరిచారు. కైరోలోని టైలర్లు కూడా ఇదే మాట చెప్పారు. అయితే, న్యూఢిల్లీకి చేరుకున్న అతన్ని ప్రసిద్ధి చెందిన సిక్కు టైలర్లకు పేరొందిన లోడి కాలనీకి తీసుకువెళ్లారు. వారు సాయంత్రం రండి అంటూ సాయంత్రం రాగానే అదే వస్త్రం నుండి కుట్టిన ఒక పర్ఫెక్ట్ ఫిట్ సూట్‌ను అందించారు. దానితో ఆశ్చర్యపోయిన ఆయన 'మీరు దీన్ని ఎలా చేయగలరు? మధ్యప్రాచ్యంలోని వారు చేయలేకపోయారు' అంటూ ప్రశ్నించాడు. దానికి వినయంగా టైలర్ 'నువ్వు అక్కడ పెద్ద మనిషివి' అంటూ తన తలపాగాని సరిచేసుకుంటున్నాడు. 'ఇక్కడ కాదు' అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చాడు. 1971 యుద్ధం విషయంలో కిస్సింజర్ దౌత్యం దక్షిణాసియాలో విఫలంకావడంతో మొత్తం ప్రపంచం లో 'తిరుగులేని దౌత్యవేత్త' అయినప్పటికీ భారతీయుల దృష్టిలో 'విఫల దౌత్యవేత్త' అని స్పష్టం అవుతున్నట్లు ఆ టైలర్ వాఖ్యలు వెల్లడి చేస్తున్నాయి.

1971లో బంగ్లాదేశ్‌గా అవతరించిన పూర్వపు తూర్పు పాకిస్తాన్ నుండి సుమారు కోటి మంది శరణార్థులు తమ భద్రత కోసం భారత్‌లోకి ప్రవేశిస్తున్నారని ఇందిరా గాంధీ ప్రభుత్వం ఆందోళన చెందుతున్న సమయంలో కిస్సింజర్ పాకిస్తాన్ పట్ల సానుభూతితో, భారత్ పట్ల కఠినంగా వ్యవహరించారు. పాకిస్తాన్ సైన్యం, నాటి పాక్ పాలకులు ఆ శతాబ్దంలో అతిపెద్ద మానవ హక్కుల విపత్తులలో ఒకటైన మూడు మిలియన్ల మందిని చంపి, సుమారు 3,00,000 మంది మహిళలపై అత్యాచారం చేసినట్లు అంచనా. అయితే, పాకిస్తాన్‌కు అనుకూలంగా అమెరికా తీసుకున్న విధానం 'వాస్తవిక రాజకీయం'గా కిస్సింజర్ సమర్ధించుకున్నారు. ఆ తర్వాత బయటపడిన అమెరికా రహస్య పత్రాలలో ఆ సమయంలో వ్యక్తిగత సంభాషణలలో ఇందిరా గాంధీ పట్ల అత్యంత అవమాకరమైన, అసభ్యకరమైన, పరుష పదజాలం ఉపయోగించాడని వెల్లడైంది. భారతీయులను 'బాస్టర్డ్' (మూరు?లు) అని అభివర్ణించాడని తెలిసింది. ఆగస్టు 1971లో భారతదేశం సోవియట్ యూనియన్‌తో స్నేహ ఒప్పందాన్ని కుదుర్చుకోవడంతో బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో అమెరికా ఓ యుద్ధనౌకను భారత్ పైకి పంపినా భారత ప్రభుత్వం



బెదిరిపోలేదు. ఆ తర్వాత పాకిస్తాన్ రాజకీయంగా కూడా బలహీనం కావడం, బంగ్లాదేశ్ భారత్‌తో స్నేహంగా ఉండడంతో ఆ సమయం కిస్సింజర్ భారత్ పట్ల శత్రు వైఖరి అవలంబించి ఘోర పరాభవానికి గురయ్యారని చెప్పవచ్చు.

'నేను రోజుకు 15 గంటలు పని చేస్తాను' అంటూ 100 ఏళ్లకు ముందు ఒక ఇంటర్వ్యూలో చెప్పిన ఆయన పట్ల ప్రపంచ నాయకులు అందరూ గౌరవప్రదంగానే వ్యవహరిస్తుండేవారు. బహుశా అమెరికా అధ్యక్షులు మాత్రమే కాకుండా చైనాకు చెందిన జి జిన్‌పింగ్ లేదా రష్యాకు చెందిన వ్లాదిమిర్ పుతిన్ వంటి ప్రపంచ నాయకులు ఎవరైనా ఆయన ఫోన్ చేస్తే మాట్లాడుతూ ఉండేవారు. బహుశా సుదీర్ఘకాలం అంతర్జాతీయ వ్యవహారాలలో అటువంటి గుర్తింపు పొందినవారు మరొకరు లేరని చెప్పవచ్చు. అమెరికా విదేశీ వ్యవహారాలపై అత్యంత విశ్వసనీయమైన, విలక్షణమైన స్వరాలలో ఒకదాన్ని కోల్పోయింది అంటూ ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ మాజీ అధ్యక్షుడు జార్జ్ బుష్ నివాళులు అర్పించారు. విదేశాంగ విధానాన్ని వాస్తవిక రాజకీయాలలో మిళితం చేయడం ఆయన ప్రత్యేకతగా భావిస్తుంటారు. నైతిక ఆదర్శాల కంటే ఆచరణాత్మక లక్ష్యాల ఆధారంగా వ్యవహరించిన కారణంగా ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో కూడా అమెరికా చైనా సంబంధాలలో ప్రతిష్టంభనను తగ్గించగలిగారు. సోవియట్ యూనియన్‌తో అణు నిరాయుధీకరణ చర్చలు జరప గలిగారు. సోవియట్ యూనియన్‌తో వ్యూహాత్మక ఆయుధాల పరిమితి చర్చలు, బాలిస్టిక్ వ్యతిరేక క్షిపణి ఒప్పందంపై చర్చలు జరిపాడు.

ఆ విధంగా రెండు అణు అగ్రరాజ్యాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించాడు. పైగా 1970ల ప్రారంభంలో అమెరికా చైనాల మధ్య బ్యాక్ చానల్ చర్చలను ప్రారంభించి, అధికారిక దౌత్య సంబంధాల స్థాపనకు దారితీయించగలిగాడు. 1972లో చైనాలో నిక్సన్ చరిత్రాత్మక చైనా పర్యటనకు ఈ ప్రయత్నాలు దోహదపడ్డాయి. ఆయన అనుసరించిన 'షటిల్ దౌత్యం' కూడా 1973 అరబ్- ఇజ్రాయెల్ యుద్ధాన్ని నియంత్రించడంలో సహాయపడింది. అయితే, పలు దేశాల మధ్య సంఘర్షణలలో ఆయన పాత్ర ఇప్పటికీ వివాదాస్పదంగా వుంది. ఒక విధంగా ఆయన దౌత్యనీతిలో చీకటి అధ్యాయాలుగా చెప్పవచ్చు. వియత్నాం యుద్ధంలో కంబోడియాపై కార్పెట్ బాంబింగ్‌లో కిస్సింజర్ కీలక పాత్ర పోషించాడు. ఇది వేలాది మంది పౌరుల మరణానికి దారితీసింది. మారణ హోమం సాగించిన ఖైమర్ రూజ్ పాలన పెరుగుదలకు సహాయపడింది. అయితే ఆశ్చర్యకర అంశం ఏమిటంటే వియత్నాం యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో చర్చలలో పాల్గొన్నందుకు 1973లో నోబెల్ శాంతి బహుమతిని పంచుకున్నాడు. సైనిక తిరుగుబాటుకు పునాది వేసిన చిలీలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అణగదొక్కడం, ఇప్పుడు బంగ్లాదేశ్‌లోని నివాసితులను చంపిన పాకిస్తాన్ నియంతకు ఆయుధాలను పంపడం వంటి వివాదాస్పద పాత్రలు పోషించాడు. అమెరికా ప్రయోజనాల కోసం చేసినట్లు చెప్పుకొన్నప్పటికీ ఇటువంటి పలు అంశాలలో కిస్సింజర్ తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. 1976లో మితవాద సైనికనాయకులు అర్జెంటీనాలో అధికారాన్ని చేజిక్కించుకున్న ప్పుడు కిస్సింజర్ వారితో 'చేయవలసిన పనులు ఉంటే, మీరు వాటిని త్వరగా చేయండి' అంటూ ప్రోత్సహించారు. అసమ్మతివాదులకు వ్యతిరేకంగా అర్జెంటీనా నియంతృత్వం అనుసరించిన 'డర్టీ వార్' కి పచ్చజెండా ఊపారని తీవ్రమైన విమర్శలకు కేంద్ర బిందువయ్యారు. వీరి హయాంలో మానవ హక్కుల ఉల్లంఘనలు ప్రబలంగా జరిగాయి. పది వేల మంది ప్రజలు హింసకు గురవడమో, హత్య కావింపబడటమో లేదా 'అదృశ్యం' కావడమో జరిగింది. అయితే తనను 'యుద్ధ నేరస్థుడు'గా భావిస్తున్న వారి గురించి ప్రశ్నించగా ఒక ఇంటర్వ్యూలో 'అది వారి అజ్ఞానానికి అద్దం పడుతోంది' అంటూ అహంకార పూరితంగా జవాబిచ్చారు. అయితే కేవలం అమెరికాలోనే కాకుండా దక్షిణ అమెరికా, మధ్యప్రాచ్యం, ఆగ్నేసియా దేశాల వ్యవహారాలలో సహితం ఆయన కీలకమైన భూమిక వహించారు. కిస్సింజర్ మే 27, 1923 న జర్మనీలో హీన్జ్ ఆల్ఫ్రెడ్ కిస్సింగర్‌గా జన్మించారు. 1938లో అతని యూదు కుటుంబం నాజీ జర్మనీ నుండి పారిపోయి న్యూయార్క్ నగరంలో పునరావాసం పొందింది. అక్కడ అతనిని హెన్రీ అని పిలవడం ప్రారంభించారు. అకౌంటెంట్ కావాలని అనుకున్న అతను 19వ పుట్టిన రోజుకు కొంత కాలం తర్వాత అమెరికా సైన్యంలో చేరాడు.

## కదం తొక్కిన సోషల్ మీడియా..

గతంలో ఎన్నికలు అంటే ప్రచార సభలు, పాదయాత్రలు, సమావేశాలు ఏర్పాటు చేసేవారు. ఇంటింటికీ తిరిగే కార్యక్రమాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చేవారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటును అభ్యర్థించేవారు. మారుతున్న కాలానుగుణంగా ఇది వరకు లాగా రోడ్లమీద ఊర్లలో కంటే సోషల్ మీడియాలోనే ఎక్కువ ప్రచారం చేసి, ఓటర్లకు దగ్గర కావడానికి ప్రధాన మార్గాలుగా సామాజిక మాధ్యమాలను ఎంచుకున్నారు. ప్రతిపక్షాలపై విమర్శలు కురిపించడానికి, సొంత డబ్బా కొట్టుకోవడానికి ప్రత్యర్థులు చేసే ఆరోపణలు తిప్పి కొట్టడానికి అభ్యర్థులు సోషల్ మీడియాను వాడుతున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, టెలిగ్రామ్, స్కైపు లాంటి అనేక యాప్‌లను డౌన్‌లోడ్ చేసి వాటిని వినియోగిస్తున్నారు. తమ తరపున పని చేయడానికి సోషల్ మీడియాను క్యాంపెనర్లుగా వినియోగిస్తున్నారు. పార్టీలపరంగా వార్ రూమ్ లను ఏర్పాటు చేసి, అన్ని మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు.

ఎన్నికల్లో ఎట్టైనా గెలవాలన్న లక్ష్యంతో తమ ప్రత్యర్థులపై నేతలు నిరాధార ఆరోపణలు సోషల్ మీడియా వేదికగా చెప్పడానికి వీలుంటుంది. అదే విధంగా ఎన్నికల్లో ఎట్లా అయినా గెలవాలి అన్న లక్ష్యం తో ఫోటోలు, వీడియోలను మార్ఫింగ్ చేయడం, ఫేక్ పత్రాలు సృష్టించడం వంటి వాటిని వివిధ గ్రూపులకు పంపుతున్నారు. సోషల్ మీడియా ఇప్పుడు రాజకీయ పార్టీల ప్రచారంలో కీలకంగా మారింది. అభ్యర్థుల గెలుపోటములను శాసించే స్థాయికి ఎదిగింది. సమాచారం సెకన్లలో లక్షలాది మందిని చేరుతుండడంతో ఇప్పుడు పార్టీలన్నీ సామాజిక మాధ్యమాల వైపు చూస్తున్నాయి. ముఖ్యంగా ఆశావహులు ప్రత్యేకంగా వారి ప్రచారానికి సంబంధించి సోషల్ మీడియా డెస్క్‌లు ఏర్పాటు చేసుకొని రోజువారీ ప్రచార వివరాలు, ప్రజలతో మమేకమయ్యే సందర్భాలను సోషల్ మీడియాలో అప్‌డేట్ చేయడానికి అవగాహన వున్న వారిని ఉద్యోగాల్లో చేర్చుకుంటున్నారు. అభ్యర్థికి పాజిటివ్ అంశాలను జత చేస్తూ సోషల్ మీడియాలో వీడియోలను రూపొందించి షేర్ చేయడానికి వీడియో ఎడిటర్లు, ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్లు, కంటెంట్ రైటర్లను నియమించుకుంటున్నారు.

డిజిటల్ మీడి యా అనేది ఎలక్ట్రానిక్ డిజిటల్ మెషీన్లు లేదా పరికరాల ద్వారా ప్రాసెస్ చేయగల, విశ్లేషించబడిన, నిల్వ చేయగల, పంపిణీ చేయగల ఏ రకమైన మీడియా అయినా డిజిటల్ మీడియా అంటారు. డిజిటల్ మీడియా అనేది ఎలక్ట్రానిక్ మీడియా, మొబైల్ ఫోన్‌లు, కంప్యూటర్‌లు, పాడ్ క్యాస్ట్‌లు, అప్లికేషన్‌లు మొదలైన డిజిటల్ ప్లాట్ ఫారమ్‌ల ద్వారా అందించబడే కంటెంట్ ప్రమోషన్‌లను కవర్ చేసే ఒక రకమైన మీడియా. కంపెనీలు, వ్యక్తులు, సమాచార మూలం, వినోదం, ఆటలు, వ్యాపారం మొదలైన వివిధ ప్రయోజనాల కోసం డిజిటల్ మీడియాను ఉపయోగిస్తున్నారు.

ఇది వ్యాపార దృక్కోణం నుండి చాలా ఉపయోగకరమైన ప్లాట్ ఫారమ్‌లను అందిస్తున్నది. మెజారిటీ కస్టమర్లు ఇప్పుడు డిజిటల్ మీడియాను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. కొన్ని పరిశ్రమ రంగాలలో ఈ సంఖ్య వ్యాపార దృక్కోణం నుండి చాలా ఎక్కువగా ఉంటుంది. డిజిటల్ మీడియాను అర్థం చేసుకోవడం, ఉపయోగించడం చాలా ముఖ్యమైనది. డిజిటల్ యుగంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తున్నది. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో కూడా సోషల్ మీడియా కొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. ప్రతి పార్టీ వారి అభ్యర్థి సోషల్ టీం లను ఏర్పాటు చేసుకోవాల్సిన అనివార్యత ఏర్పడింది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ప్రచారం లో యాక్టివ్‌గా ఉండడానికి పార్టీల



అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు. ఓటర్లను ప్రభావితం చేయాడానికి క్రియేటివ్ కంటెంట్‌తో ప్రచారం చేస్తున్నారు. ప్రధానంగా ఒక పార్టీ అభ్యర్థి తన ప్రచారంలో భాగంగా ఒక గ్రామంలో వెళ్లి మాట్లాడితే, కేవలం ఆ గ్రామ ప్రజలే కాకుండా యూట్యూబ్, ఫేస్‌బుక్‌ల లైవ్ స్ట్రీమింగ్ ద్వారా డిజిటల్ ప్రచారం సాగిస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థులు తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ డాక్యుమెంటరీ రూపంలో ప్రజలకు చేరవేయడానికి ప్రయత్నిస్తుంటే, ప్రతిపక్ష పార్టీల నేతలు తమ పార్టీ మేనిఫెస్టోను, తాము గెలిస్తే ఏం చేస్తామో సోషల్ మీడియా వేదిక ద్వారా పబ్లిసిటి చేస్తున్నారు. ప్రత్యర్థులు ఏమైనా మాటలను తప్పుగా మాట్లాడినప్పుడు, చేయరాని హావభావాలు వ్యక్తపరచినపుడు నిమిషాల్లో ఆ వీడియోను ఎడిట్ చేసి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ తిప్పుతున్నారు. దీంతో గతంలో మాదిరిగా కాకుండా అభ్యర్థులు చాలా జాగ్రత్తగా మాట్లాడాల్సిన అవసరాన్ని సోషల్ మీడియా తీసుకు వచ్చింది. పెరుగుతున్న సాంకేతికత, యంత్రాలపై ఆధారపడడం వలన యంత్రాలతో మన పరస్పర చర్య పెరుగుతోంది. అందువల్ల ప్రతి ఒక్కరి జీవితంలో డిజిటల్ మీడియా పాత్ర కూడా పెరుగుతోంది. ప్రతి నిమిషానికి డిజిటల్ సోర్సెస్‌లో కొత్తదనం జోడిస్తున్నది. ఈ సమాచారాన్ని అన్వేషించే యూజర్ బేస్ కూడా పెరుగుతోంది. గత దశాబ్దంలో రాబోయే రేడియో స్టేషన్‌లు, ఇ రిటైల్ వెబ్‌సైట్‌లు, లాజిస్టిక్ కంపెనీలు, సెర్చ్ ఇంజన్లు మొదలైన డిజిటల్ ప్లాట్ ఫారమ్‌ల ఆధారంగా వ్యాపారాలు గణనీయంగా పెరిగాయి.

డిజిటల్ ప్లాట్ ఫారమ్‌లలో మార్కెటింగ్ వినియోగం పెరుగుతోంది. అనేక సామాజిక మాధ్యమాల వేదికగా ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అందరూ ఎంఎల్ఏ టికెట్ పొందిన వారు సోషల్ మీడియాలో తమకు టికెట్ ఇచ్చిన పార్టీలకు మద్దతు ఇవ్వాలని పోస్టులు వైరల్ చేసుకుంటున్నారు. అభ్యర్థులు తమకు మద్దతుగా ప్రచారం చేయాలని అత్యధికంగా ఫాలోవర్స్ వున్న పేజీ నిర్వాహకులను సంప్రదిస్తున్నారు. లక్ష సబ్‌స్క్రైబర్స్ వున్న యూట్యూబ్ పేజీకి ఓ ధర, ఆపై వున్న పేజీలకు ఓ ధరను నిర్ణయిస్తూ వారి మద్దతు కూడగట్టుకుంటున్నారు. ఇప్పటికే వార్త కంటెంట్‌తో ఉన్న యూట్యూబ్ పేజీలకు మరింత డిమాండ్ పెరిగింది. అభ్యర్థి ప్రచారం నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు కంటెంట్ సృష్టించి వీడియోలు ప్రసారం చేసి అభ్యర్థికి ఆదరణ వచ్చేలా యాక్టివిటీ అంతా సోషల్ మీడియా నిర్వాహకులే చూసుకుంటారు.

మొత్తంగా ఎన్నికల ప్రచారం సోషల్ మీడియాలో కౌంటర్ ఎటాక్‌లతో జోరందుకోనుంది. చాలా మంది టీనేజర్లు రోజూ (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, యూట్యూబ్, వైన్, స్నాప్‌చాట్, వీడియో గేమ్‌లతో సహా) ఏదో ఒక రకమైన ఆన్‌లైన్ మీడియాలో నిమగ్నమైపోతున్నారు. టీమ్ సోషల్ మీడియా వ్యసనం వల్ల అధిక మీడియా వినియోగం మొదలైంది. పెరుగుతున్న మంచి అనుభూతినిచ్చే మార్గంగా సోషల్ మీడియాపై అందరూ ఆధారపడటం వల్ల వేగంగా దుష్ప్రభావం మొదలైంది. చెడు పరిణామాలకు తవివ్వకుండా మంచి వాటికే సోషల్ మీడియాను, డిజిటల్ మీడియాను వాడాలని ఆశిద్దాం.

# అయోధ్య రామమందిరం భారతీయ సంస్కృతికి చిహ్నం.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

**శేర్లింగంపల్లి వెలుతురు:** అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవం సందర్భంగా సోవవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్, ఇంద్ర నగర్ హనుమాన్ ఆలయంలో సీతారాములకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ స్థానిక నాయకులతో కలసి ప్రత్యేక



పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ, మనెపల్లి సాంబశివరావు, మారేలా శ్రీనివాస్, శశిధర్, వాసు, సంగమేష్, మూతయ్య, ఇష్మాయిల్, రాజు, వెంకట్, నాగేశ్వరరావు, బాలు, రెహమాన్, రవి, పాండు, మాజర్, శివ, శీర్ష సత్తుర్, సుజత, ప్రవీనా, వాసవి తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట్‌లో రామనామంతో పులకించిన ప్రభునగర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠతో యావత్ దేశం పులకించిపోయింది. రామనామస్మరణతో ప్రతి భక్తుడి హృదయం ఉప్పొంగింది. ఇదే సమయంలో నవాబుపేట్ (ప్రభునగర్) మండల కేంద్రంలో మాణిక్ ప్రభు దేవాలయం నుండి ఏత్ రాజ్ పల్లి హనుమాన్ దేవాలయం వరకు అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు ,యువకులు,మహిళలు,చిన్నారులు,ఉత్సాహంగా పాల్గొని శోభాయాత్ర నిర్వహిం చారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించి బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠను అట్టహాసంగా భక్తి శ్రద్ధలతో ఆటా పాటలతో జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,యువకులు,మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.

# రాములవారి సేవలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**కూకట్‌పల్లి, వెలుతురు:** అయోధ్యలో సీతారామచంద్రుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా సోమవారం వివేకానందనగర్ లోని అయ్యప్ప దేవస్థానంలో గల అభయ ఆంజనేయ స్వామి ప్రాంగణములో సీతారామచంద్రస్వామి ఉత్సవ మూర్తులకు నిర్వహించిన విశేష పూజా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు దశాబ్దాల కల నెరవేరుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం దీపాలను వెలిగించాలని, రామనామాన్ని పలకాలని కోరారు. అనంతరం అయోధ్య నుండి వచ్చినటువంటి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయోధ్య రామమందిరం భారతీయ సంస్కృతికి చిహ్నం

## కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్ (వెలుతురు):** అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవం సందర్భంగా సోమావారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలారదేవ్ పల్లి,



అత్తాపూర్ శంషాబాద్‌లో మైలారదేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు

# కరాటే ఛాంపియన్ షిప్‌లో పాల్గొని విజయం సాధించిన డా.ఆర్.ఎల్.ఆర్ పాఠశాల విద్యార్థి

**జహీరాబాద్, 22 జనవరి, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని పస్తాపూర్ లోగల డా.ఆర్.ఎల్.ఆర్ పాఠశాలలో 6వ తరగతిలో చదువుతున్న పస్తాపూర్ కు చెందిన సూర్యాపేట సురేష్ కుమారుడు సూర్యాపేట కృపా సాథ్విక్ హైద్రాబాద్ లోని కోట్ల విజయ్ ంభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన కరాటే ఖిలాడీ సీజన్ 2024 పాల్గొని విజయం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మరియూ గ్రామస్తులు తల్లిదండ్రులు మాస్టర్స్ కరుణ్ ,సతీష్ కుమార్ కు శు భాకాంక్షలు తెలుపడం జరిగింది.







# అక్రమ నిర్మాణాలపై ప్రేమచూపిస్తున్న రెవెన్యూ అధికారి

ఒక నిర్మాణం సగం కూల్చివేత.. మరో నిర్మాణంపై అతి ప్రేమ..!

ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాల కూల్చివేత...

అక్రమ నిర్మాణాలకు కూల్చివేతలు అధికారుల అత్యుత్సాహం..!

రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిర్లక్ష్యం వల్లే కబ్జాలకు కారణం..

పూర్తిస్థాయిలో నేలమట్టం చెయ్యాలి : స్థానిక ప్రజలు..

**కుత్బుల్లాపూర్ వెలుతురు:** ఆదివారం వెలుతురు దినపత్రికలో ప్రచురితమైన దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా.. కట్టేస్తుంద్రు.. అమ్మేస్తుంద్రు శీర్శికన ప్రచురితమైన కథనానికి రెవిన్యూ అధికారులు స్పందించారు. ఎట్టకేలకు సోమవారం అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. కుత్బుల్లాపూర్ మండల రెవిన్యూ పరిధిలోని జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప సర్వే నెంబర్ 348/1లోని సంస్కృతి పాఠశాల సమీపంలోని ప్రభుత్వ భూమిలో రెండు గదులుగా వెలిసిన అక్రమ నిర్మాణాల్లో ఒక గదిని కూల్చివేశారు. స్థానిక విలేకరులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని వివరణ కోరగా మిగతా అక్రమ నిర్మాణాన్ని తహసిల్దార్ తో చర్చించి కూల్చివేస్తామని వెటకారంగా సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై పలువురు బాధితులు ఒక గదిని కూల్చి మరొక గదిని కాపాడడంపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తూతూ మంత్రంగా కూల్చివేసి అధికారులు పక్షపాతం వహించి అత్యుత్సాహం చూపించారని ఆరోపించారు.

ఆ అక్రమ నిర్మాణాలు పై అంత ప్రేమ ఎందుకు చూపుతున్నారో అర్థంకాక ప్రజలు సతమతమవుతున్నారు. పూర్తిగా నేలమట్టం చేయాల్సిన అక్రమ నిర్మాణాలను సగంలోనే తొలగించి చేతులు దులుపుకున్నారని స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కుత్బుల్లాపూర్ తహసిల్దార్ వెంటనే స్పందించి మిగిలిపోయిన అక్రమ నిర్మాణాలని పూర్తి స్థాయిలో వెంటనే కూల్చివేసి ప్రభుత్వ భూమిని కాపాడి కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# శ్రీరాముడు ప్రజల గుండెల్లో ఆత్మారాముడై వెలుగొందుతున్నాడు

## - పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి వెలుతురు:** అయోధ్యలో బాలరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న శుభ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుడు గిరిధర్ ఆహ్వానం మేరకు అల్లాపూర్ డివిజన్ న్యూ రామారావు నగర్ కాలనీ, మరియు అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో రామారావు నగర్ కాలనీలోని ప్రసన్నంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకలకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మూసాపేట డివిజన్ లో మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నదాన కార్యక్రమంలో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ శ్రీరామ చంద్రుడు అందరివాడు అందుకే తరతరాలుగా ప్రజల గుండెల్లో ఆత్మారాముడై వెలుగొందుతున్నాడని, చెడుపై మంచి సాధించిన విజయమే శ్రీరామ చరితం చెబుతుందన్నారు. ఆయన సూచించిన మార్గం నేడు ప్రపంచానికి ఆదర్శనీయమని కొనియాడారు. శ్రీరాముని కృప కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రజలందరిపైన ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పురేందర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, మూసాపేట డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లేష్ యాదవ్, బాల రాజు, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామ శోభాయాత్ర...

## ప్రత్యేక పూజలు చేసి యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్‌పల్లి వెలుతురు:** భవ్య శ్రీ రామ చంద్ర స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా జగద్గిరిగుట్ట సాగర సంగం ఆధ్వర్యంలో సోమవారం శ్రీరామ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. జగద్గిరిగుట్ట శిరిడి హిల్స్ సగర సంగం కార్యాలయంలో ముందుగా సగరుల కుల గురువు భగీరథ మహర్షికి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాజీ కార్పొరేటర్ రంగారావు డివిజన్ అధ్యక్షులు జి సంజీవరెడ్డి టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సగర యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీరామ శోభాయాత్రను కార్పొరేటర్ రోజా దేవితో కలిసి అరికెపూడి గాంధీ జండా ఊపి ప్రారంభించారు.

ంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగరుల కుల గురువైన అపర భగీరథ మహర్షి వంశానికి చెందిన సగరులు శ్రీరామ శోభాయాత్రను అయోధ్య శ్రీ రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామ శోభయాత్ర నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, సాగర సంగం అధ్యక్షులు అస్కాని కొండయ్య సాగర్, ప్రధాన కార్యదర్శి ఆస్కాని శ్రీనివాస్ సాగర్, కోశాధికారి కొమ్ముల రాజేష్ సాగర్, మహిళా సంఘం అధ్యక్షురాలు ఆ స్కానీ తిరుపతమ్మ, ప్రధాన కార్యదర్శి



ఆర్ డి శాంత సాగర్, కోశాధికారి హేమలత సాగర్, యువజన సంఘం అధ్యక్షులు గిన్నె రాముసాగర్, ప్రధాన కార్యదర్శి ఆర్. చంద్రమోహన్ సాగర్, కోశాధికారి భాస్కర్ సాగర్ స్టీరింగ్ కమిటీ నాయకులు గౌరవ సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారంలో ఘనంగా శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట వేడుకలు

**కొల్చారం, జనవరి 22 (వెలుతురు న్యూస్):** జనవరి 22 సోమవారం అయోధ్యలో రామ మందిర ప్రారం భోత్సవం, శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలను పురస్కరిం చుకొని మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా గ్రామ ప్రవేశ మార్గంలోని బొడ్రాయి వద్ద గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస శర్మ చేతుల మీదుగా కాషాయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం డీజే చప్పుల్లతో, రామనామ జపాలతో, రాముల వారి కీర్తనలు, హరే రామ హరే కృష్ణ మంత్రోచ్చారణలతో రాముల వారి చిత్రపటాన్ని గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ శివాలయం చేరుకున్నారు. దారి పొడుగునా భక్తులు కాషాయ జెండాలు ధరించి



భక్తిశ్రద్ధలతో రామ కీర్తనలు ఆలపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై మహమ్మద్ గౌస్, ఎంపీడీవో గణేష్ రెడ్డిలు కాషాయ జెండాలు ఊపి ర్యాలీని ప్రారంభించారు.



అనంతరం శివాలయంలో సీతారామ లక్ష్మణులు, హనుమంతుల విగ్రహానికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కోట్లాది మంది భారతీయుల నమ్మకానికి ప్రతీక
# అయోధ్య రామ మందిరం

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ (వెలుతురు):** నియోజకవర్గం పరిది లోని శంషాబాద్ మండలం నర్కుడ అమ్మ పల్లి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఏర్పాటు చేసిన స్క్రీన్ లో అయోధ్య లోని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం విక్షించినఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనంతరం శంషాబాద్ హుదా కాలనీ మైలార్దేవపల్లిలోని కాటేదాన్ హనుమాన్ దేవాలయం కన్యాక పరమేశ్వరి దేవాలయం హౌసింగ్ బోర్డు కాలనీ లోని స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కోర్ట్ లో ఫలితం రావడంతో భారత దేశంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో ఉన్న ప్రతిఒక్కరు రామాలయం నిర్మాణానికి సహాయ సహకారాలు అందించారని ఇది ఏ ఒక్కరి పండగ కాదని ప్రజలందరి పండగ అని అన్నారు. కార్యక్రమం స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కొమ్మాయిగూడెం గ్రామంలో
# అభిషేకం, హోమ యజ్ఞలు

**వెలుతురు న్యూస్ యాదాద్రి డిస్ట్రిక్ట్ భువనగిరి:**
అయోధ్యలో శ్రీరాములవారి విగ్రహ ప్రాణ ప్రతిష్టని పురస్కరించుకొని కొమ్మయిగూడ గ్రామంలో, హనుమాన్ టెంపుల్ లో బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో హోమం యజ్ఞ్యాగాలు అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండ మధుకర్ రెడ్డి బెల్లి లింగస్వామి నవీన్ రెడ్డి అశోక్,



నరేష్, శంకరయ్య, శివ, మహేష్ రెడ్డి,సింహాద్రి, హరికిషన్, మహేష్,కృష్ణ,వెంకటేష్,సంతోష్ రెడ్డి కొమ్మాయిగూడం గ్రామస్తులు భక్తులు పాల్గొనడం జరిగింది.

## కక్కిరేణి గ్రామంలో స్వర్ణ గిరి రామాలయం
# విగ్రహ ప్రాణ ప్రతిష్ట


**వెలుతురు న్యూస్ యాదాద్రి డిస్ట్రిక్ట్ భువనగిరి:**
అయోధ్య శ్రీరాములు విగ్రహ ప్రాణ ప్రతిష్టని పురస్కరించుకొని కక్కినేని గ్రామంలో స్వర్ణ గిరి రామాలయంగ్రహ ప్రాణ ప్రతిష్టని పురస్కరించడం జరిగింది. ఈ స్వర్ణగిరి రామాలయం మూడు గ్రామాల మధ్యలోకక్కిరేణి, మంద్ర, చిన్న తుమ్మలగూడెం, గ్రామాల మధ్యలో దేవాలయం



నిర్మించడం జరిగింది. స్వర్ణ గిరి రామాలయం నిర్మాణదాత ఉంద్రాలింగారెడ్డి. దేవాలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన విశ్వహిందూ పరిషత్ రామన్నపేట వలిగొండ అధ్యక్షులు నోముల శ్రీనివాసు మరియు కక్కిరేణి విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు సోమన బోయిన వెంకటాద్రి ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన వెంకటేశ్వర్లునీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిల్ల శ్రీనివాస్ స్వర్ణ గిరి రామాలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీ కారంపూడి కృష్ణమాచార్య భక్తులను ఆశీర్వదించడం జరిగింది.

## శ్రీరామ ప్రాణప్రతిష్ఠ మహోత్సవ సందర్భంగా
# లారీ డ్రైవర్స్ అన్నదానం

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
అయోధ్య శ్రీరామ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి లారీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులకు, ప్రజాప్రతినిధులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి లారీ యూనియన్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







# ఒంటెల్ గడ్డతాండలో ఘనంగా 24వ పాత పంటల జాతర

**జహీరాబాద్, 22 జనవరి, వెలుతురు:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని ఒంటెల్ గడ్డతాండలో డి డి ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న 24వ పాత పంటల జాతర సోమవారం జరిగింది. ఈ జాతరలో తాండలోని పెద్దలు, చిన్నలు అందరు వచ్చి దేవుని బండికి పూజలు చేసినారు. గ్రామ సర్పంచ్ దేవుని బండికి కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపు ప్రారంభించినారు. వారి సాంప్రదాయ నృత్యలతో, పాటలతో బండ్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా యన్. వినయ్ కుమార్ జాతర కో ఆర్డినేటర్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాల నుండి పాత పంటల జాతర్లు చేస్తున్నాము, రాను రాను ప్రభుత్వం ద్వారా హైబ్రిడ్ పంటలు వచ్చినాయి, మన చిరుధాన్యాల పంటలు తక్కువ అవుతున్నాయి. ఈ చిరుధాన్యాల పంటలు ఎక్కువగా పండించాలి. ఈ పంటల ద్వారా అందరికి మంచి తిండి దొరుకుతుంది, మన ఆరోగ్యం కూడా బాగుంటుంది, మనము భూతల్లిని కాపాడుకొన్న వాళ్ళం అవుతాము. పశువులకు మేత దొరుకుతుంది. అవి కూడా ఆరోగ్యంగా ఉంటాయి, జన్యూమార్పిడి పంటలు వచ్చినవి, ఎక్కువ దిగుబడి వస్తుంది అంటున్నారు, అయిన ఈ విత్తనాలు వాడరాదు అంటున్నారు. గతంలో కరోనా వచ్చినప్పుడు ఈ చిరుధాన్యాల పంటలు తిన్నవారందరు కూడా ఆరోగ్యంగా ఉన్నారు. వీటిని తిన్నటువంటి వారికి బి.పి, షూగర్ తదితర రోగాలు కూడా దరిచేరలేదు. ఇప్పుడు వస్తున్నటువంటి రోగాలను తట్టుకోవాలి అంటే చిరుధాన్యాల పంటల తిండి తప్పకుండా తినాలి అన్నారు.

అనంతరం రాథోడ్ సావిత్రి బాయి, తాండ సర్పంచ్ మాట్లాడుతూ చిరుధాన్యాల పంటలు పండించాలి అంటే రైతులకు ప్రభుత్వం నుండి సహకారం అందించాలి, ప్రభుత్వం సహకారం అందించినట్టైతే ఎక్కువ ఎకరాల్లో ఈ పంటలు పండించే అవకాశం ఉంటుంది. అదే విధంగా ఈ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి, కోనుగోళ్ళు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. రేషన్ ద్వారా బియ్యంతో పాటు చిరుధాన్యాల వంటలైన కొర్రలు, సామలు, సజ్జలు ఇవ్వాలి అన్నారు. స్వచ్ఛంధ సంస్థకు చెందిన 6 గ్రామాల నుండి 25 మంది రావడం జరిగింది, అందరి ఆరోగ్యం బాగుండాలి. అంటే చిరుధాన్యాలు తినాలి అని తెలిపినారు. ఈ ప్రాంతంలోని మహిళా రైతులు చిరుధాన్యాల వంటలు చాలా అధ్భుతంగా పండిస్తున్నారు అని తెలిపినారు. రమేష్, కెవికె శాస్త్రవేత్త మాట్లాడుతూ చిరుధాన్యాల పంటల తిండిలో ఎక్కువ రకాల పోషకాలు ఉంటాయి అంతే కాకుండా ఈ పంటలు వేసినప్పుడు తానంతట తాను వచ్చే ఆకు కూరల్లో ఎక్కువ రకాల పోషకవిలువలు ఉంటాయి అని తెలిపినారు. చిరుధాన్యాలు ఎక్కువగా పండించాలి, ఈ వంటలు పండించిన రైతులకు ప్రభుత్వం బోనస్ ఇవ్వాలి అని కోరినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి రాథోడ్ సావిత్రి బాయి, డిడియస్ గ్రామ సూపర్వైజర్ టి. మంజుల మరియు డిడియస్ సిబ్బంది చుక్కమ్మ, పూలమ్మ, చిన్న నర్సమ్మ, జనరల్ నర్సమ్మ, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, అల్గోల్ సర్సమ్మ, బాలయ్య, వినయ్కుమార్, కెవికె శాస్త్రవేత్త రమేష్ మరియు గ్రామానికి చెందిన రైతులు, డిడియస్ మహిళా సంఘం మెంబర్లు, స్వచ్ఛంద సంస్థకు చెందిన ప్రతినిదులు తదితరులు ఈ జాతరను తిలకించినారు.

## హిందువుల చిరకాల స్వప్నాన్ని
# సాకారం చేసిన నాయకుడు నరేంద్ర మోడీ..

### బిజెపి నాయకులు నరేందర్ రెడ్డి, కుమార్ యాదవ్

**ఆల్విన్ కాలనీ వెలుతురు:**
అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న శు భవేళ ఆల్విన్ కాలనీ డివిజన్‌లో జలకన్య సర్కిల్ దగ్గర బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు రాహుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాషాయ ధ్వజారోహణ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరేందర్ రెడ్డి, బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ లు డివిజన్ బిజెపి అధ్యక్షులు కమలాకర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు లతో కలిసి శ్రీ రాముని చిత్రపటానికి పూలాభిషేకం చేశారు. ఈ సంధ ర్భంగా నరేందర్ రెడ్డి, కుమార్ యాదవ్ లు మాట్లాడుతూ దేశంలో ఉన్న హిందువులందరూ ఒక్క తాటిపైకి వచ్చి ఎంతో గొప్పగా బాల రాముని యొక్క ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ ఉత్స వాలను జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. హిందువుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆదర్శమైన వ్యక్తిగా రాముడు చరిత్రలో నిలిచాడు అన్నారు. గొప్ప పరిపాలన దక్షకుడిగా రాముడు పేరు ఉన్నదని అందుకే రామరాజ్యం రావాలని



ప్రజలు కోరుకుంటున్నారని అది నరేంద్ర మోడీ నేతృత్వంలో తప్పకుండా జరిగి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామకృష్ణ, చారి, సతీష్, రమేష్, రఘు, శ్రీను, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుల నమ్మకానికి ప్రతీక అయోధ్య రామ మందిరం...

### నియోజకవర్గం కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్..


**కూకట్‌పల్లి వెలుతురు:** కోట్లాది మంది భారతీయుల నమ్మకానికి ప్రతీక అయోధ్య రామ మందిరం అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు.
అయోధ్య శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మూసాపేట్ డివిజన్ కంటెస్టెంట్ కార్పోరేటర్ గోపిశెట్టి రాఘవేందర్ నియోజకవర్గం లోని మోతినగర్, మూసాపేట్, అల్లాపూర్, జింకలవాడ, ఫేతేనగర్, ప్రభాకర్ రెడ్డి నగర్ లలో రాములవారి ఆలయాలలో ప్రత్యేక పూజలలో మరియు అన్నప్రసాద కార్యక్రమంలో




పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో కుక్కల రమేష్ ముదిరాజ్, జ్యోతి,జింకలవాడ రాజు, తివారి, ఆకారం అనిల్ , వాసు, చిన్న ముదిరాజ్,సతీష్ గౌడ్, సుధాకర్, నరసింహ యాదవ్, విట్టల్, పల్లపు వేణు,కనకయ్య పి, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రెండవసారి బిఎస్పి పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిలుగా ఎన్నికైన అందోజు శంకరాచారి, ఏర్పుల అర్జున్‌కి హార్దిక శుభాకాంక్షలు: సామ్రాట్ కిరణ్

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
మునుగోడు ప్రజలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, ఐపిఎస్ (రిటైర్డ్) నాయకత్వంలో రెండవ సారి నియోజకవర్గ ఇన్చార్జిలుగా నియమింపబడిన అందోజు శంకరాచారి , ఏర్పుల అర్జున్ కి బివిఎఫ్ నల్గొండ జిల్లా కన్వీనర్ సామ్రాట్ కిరణ్ ఓ ప్రకటనలో హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా సామ్రాట్ కిరణ్ మాట్లాడుతూ రానున్న బహుజన రాజ్యంలో బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చెందాలంటే కేవలం బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే అని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు సబ్బండ కులాలు అధికారంలోకి రావాలంటే బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో ప్రతి ఒక్కరు పనిచేసి ప్రతి ఒక్కరూ రాజ్యాధికారం సాధించి అభివృద్ధి చెందాలని కోరారు. మునుగోడు నియోజకవర్గంలో బహుజనుల అభివృద్ధి కొరకు



బహుజన రాజ్యం కోసం కృషి చేయాలని ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేయాలని తెలియజేస్తూ అందోజు శంకరాచారికి , ఏర్పుల అర్జున్ కి హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.



### శ్రీరాముడి రథయాత్రలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్...

**శేర్లింగంపల్లి వెలుతురు:** కూకట్ పల్లి ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో హైదర్ నగర్ లోని మైసమ్మ టెంపుల్ నుండి శ్రీ రామచంద్రుల విజయోత్సవ రథయాత్రలో శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం కోట్లాది మంది భారతీయుల నమ్మకానికి ప్రతీక అన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ ను ఇస్కాన్ వారు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్ జగదీశ్వర్ గౌడ్ కు శ్రీరాముడి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొని శ్రీరామ చంద్రమూర్తిని దర్శించుకున్నారు.



## సర్పంచ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కొల్చారం, జనవరి 22 (వెలుతురు న్యూస్):**
అయోధ్యలో రాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ సందర్భంగా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో రాములవారి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైభవంగా రాముని ఊరేగింపు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాధవి శ్రీశైలం తన సొంత ఖర్చులతో గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు.

## శ్రీ శ్రీ సంత్ శిరోమణి గురు రవిదాస్ మోచి సంఘం వారి అధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ

**జహీరాబాద్, 22 జనవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములో అయోధ్య బల రాముని విగ్రహ ప్రతిష్టాపన సంధర్భంగా కుల మతాలకు అతీతంగా హిందూ బందువులు అందరూ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ శ్రీ శ్రీ శ్రీ సంత్ శిరోమణి




గురు రవిదాస్ మోచి సంఘం వారి అధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మోచి సంగం నాయకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గ్రామ గ్రామాన అయోధ్యా శ్రీ సీతా రామచంద్ర స్వామి పండుగ

**నంగునూర్ మండలం వెలుతురు జనవరి22:**
నంగునూరు మండలం 500 సంవత్సరాల కల నెరవేరడంతో గ్రామ గ్రామాన అంగరంగ వైభవంగా అయోధ్యా శ్రీ సీతా రామచంద్ర స్వామి వారికి ఎంతో భక్తి శ్రద్దలతో అభిషేకం కళ్యాణం





అన్నదాన కార్యక్రమము శోభాయాత్ర కన్నుల పండుగగా నిర్వంచారు
అయోధ్య నుండి వచ్చిన శ్రీ రాముడి అక్షింతలు అయోధ్య పూజిత అక్షింతలు నెత్తిన చల్లుకొని హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజల అనంతరం జైశ్రీరామ్ నినాదాలతో ర్యాలీ భక్తులు భజన పాటలతో ప్రతి ఇంటి నుండి 5 దీపాల చొప్పున ఆంజనేయ స్వామి ఆలయం మొత్తం దీపారాధనలు చేశారు.
ఈ కార్యక్రమంలో సీతారామచంద్ర స్వామి భక్తులు ఆంజనేయ స్వామి భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన రామయ్య పండుగ సంబురాలు

**నంగునూరు మండలం వెలుతురు జనవరి 22:**
నంగునూరు మండలం కొండంరాజుపల్లి గ్రామంలో ఇంటిని శుభ్రం చేసుకుని వాకిట్లో ముగ్గులు వేసి ఉదయం 6:00 గంటలకు ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామికి అభిషేకం 11 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించి





తదనంతరం గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సాయంకాలం ప్రతి ఇంటి నుండి 5 దీపాలు చొప్పున ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం మొత్తం దీపారాధనలు చేశారు శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలరాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు...

**కూకట్‌పల్లి వెలుతురు:** అయోధ్య శ్రీరామ జన్మభూమిలో శ్రీ బాలరాముని నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సోమవారం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అల్లాపూర్ డివిజన్ లోని రామారావు నగర్ లో గల శ్రీశ్రీశ్రీ వినాయక, శివపార్వతి, ప్రసన్నాంజనేయ, నవగ్రహ, నాగదేవత దేవాలయంలో, బోరబండలోని శ్రీ రామ, నల్లపోచమ్మ దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశం మొత్తం కాషాయమయంగా మారిందని అన్నారు. రామచంద్రుని భక్తిశ్రద్ధలతో పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



### గోదావరి అంజిరెడ్డి నేతృత్వంలో సంగారెడ్డి జిల్లాలో

## బీజేపీ బలపడటం ఖాయం

**- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప**

**నారాయణఖేడ్ వెలుతురు జనవరి 22:**
సంగారెడ్డి జిల్లా లో బీజేపీ నూతన అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి నేతృత్వంలో పార్టీ బలపడటం ఖాయం అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జన వాడే సంగప్ప జోస్యం చెప్పారు. పార్టీ నూతన అధ్యక్షురాలిగా నియామకం అయ్యాక సంగారెడ్డి లోని పార్టీ జిల్లా కార్యాలయంలో గోదావరి అంజిరెడ్డి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా సంగప్ప ఆమెకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు చెప్పారు. త్వరలో రాబోయే ఎంపీ ఎన్నికల్లో జిల్లాలో బిజెపి విజయం సాధించటం ఖాయం అని ఆయన అన్నారు. మహిళా నాయకురాలికి జిల్లా అధ్యక్షురాలిని చేసిన ఘనత బిజెపి కే దక్కుతుందని సంగప్ప పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఆశించినప్పటికీ దక్కకపోయినా పార్టీ అభ్యర్థి కోసం గోదావరి అంజి రెడ్డి కష్టపడి పని చేశారని అన్నారు. ఆమె నిబద్ధత అంకితభావం పార్టీని మరింత బలపడేందుకు ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి రంగారెడ్డి, అంజిరెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు





## శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మన్నేబోయిన కృష్ణ యాదవ్ , నవోదయ యాదవ్ కృష్ణమాచారి ఈవో లక్ష్మారెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 22:**
సోమవారం రోజున అయోధ్యలో శ్రీ రామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్లోని అడిగ్మెట్ ప్రాంత శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రపంచ దేశంలో ఉన్న ప్రజలందరూ
సుఖ సంతోషాలతో ఉండాలని ఆ శ్రీరాముని ఆశీర్వాదం ప్రజలపై ఉద్యోగులపై అధికారులపై ఆశీస్సులు ఉండాలని కోరుకున్నాను .. టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మన్నేబోయిన కృష్ణ యాదవ్ మరియు నవోదయ యాదవ్ కృష్ణమాచారి ఈవో లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**హైదరాబాద్ వెలుతురు జనవరి 22:** కరసేవకుని కి 32 సంవత్సరాలు అనంతరం కోతపెట్ భవాని అమ్మవారి దేవాలయ ప్రాంగంలోని బిజెపి నాయకులు శ్రీ మురళీధర్ రావు గారి చేతుల మీదుగా శ్రీ అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జాగృతి రామ్ గారికి చిరు సన్మానం



## తాళ్లవెళ్యాంలలో శ్రీ రామ్‌ని ప్రాణప్రతిష్ట ప్రత్యేక పూజలు

**చిట్యాల మండలం వెలుతురు జనవరి 22:**
శ్రీ రామ్ ని ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా తాళ్లవెళ్యాంల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి మరియు శ్రీ రామాలయం మరియు గ్రామ దేవత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి



గా గ్రామ సర్పంచి జనగాం రవీందర్ గౌడ్, ఎంపీటీసీ వడ్డెపెల్లి లక్ష్మి పతి, పానుగుల్లా అంజయ్య ఉప సర్పంచి, ఏరుకొండ నర్సింహా 1వ వార్డ్ నెంబర్, పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి, నకరికంటి నగేష్ తదితరులు పూజ కార్యక్రమంలో పాల్గొని గ్రామం అభివృద్ధి చెందాలని కోరుకున్నారు

## గోడుకొండ్ల గ్రామంలో ఘనంగా రాముల వారి శోభాయాత్ర

**దేవరకొండ వెలుతురు న్యూస్ జనవరి 22:**
చింతపల్లి మండల పరిధిలోని గోడుకొండ్ల గ్రామంలో రామభక్తులు శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో అయోధ్యలో బాలరాముల వారి విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండూరు శ్రీనివాస్ శ్రీదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన



చైర్మన్ కాశకుని యాదయ్య, ముడిగ వెంకటయ్య, ఆకుతోట నరసింహ, గోవిందరాజు, వల్లపు శ్రవణ్ నవీన్, గొట్టే పర్వతాలు, దేశిడి నరసింహ, బాదేపల్లి నిరంజన్ గౌడ్, దేవేందర్ నాథ్ దాస్, నిర్మల, శంకర్, కట్కూర్ నారాయణరావు ఉపసర్పంచ్ మరియు గ్రామ పెద్దలు ప్రజలు భారీ సంఖ్యలో పార్టీలకతీతంగా పాల్గొన్నారు.








# ఇంట్లో తొడపాశం పెడుతుంటే... కమ్యూనిస్టులు జై శ్రీరాం అంటున్నారు

**అయోధ్య కరసేవకుల బలిదానాల త్యాగమే ఇదంతా**

**చనిపోతామని తెలిసి కూడా బలైపోయిన చరిత్ర కరసేవకులదే**

**హిందువుల విరాళాలతోనే రామ మందిర నిర్మాణం జరగాలన్నదే మోదీ ఆకాంక్ష**

**శతాబ్దాల కల నెరవేరినందుకు సంతోషంగా ఉంది**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలు**

**కరీంనగర్ ప్రకాశం గంజ్ రామ మందిర ప్రాణ ప్రతిష్ట మహెూత్సవాల్లో పాల్గొన్న బండి సంజయ్**

**బండి సంజయ్ రూపాయి అడిగితే అమ్మవారు 100 రూపాయల ఫలం ఇవ్వబోతున్నారు**

**పండితులువేణు మహారాజ్ జోస్యం**

**కరీంనగర్ వెలుతురు జనవరి 22:** దేవుడే లేడని మాట్లాడిన కరడుగట్టిన కమ్యూనిస్టులు సైతం బయటకొచ్చి జై శ్రీరాం అంటూ నినాదాలు చేసే రోజులు వచ్చాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంతో యావత్ ప్రపంచమంతా రామ మయమైందన్నారు.

అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట మహెూత్సవంలో భాగంగా కరీంనగర్ లోని ప్రకాశం గంజ్ లోని వరసిద్ది వినాయక ఆలయం వద్ద ఘనంగా నిర్వహించిన ఉత్సవాలకు బండి సంజయ్ హాజరయ్యారు. భారీ ఎత్తున ప్రజలు హాజరై జై శ్రీరాం అంటూ నినదించారు. వందలామంది కాగడాలు చేతపట్టుకుని రామ జ్యోతులు వెలిగించారు. టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే...

రాముడు బీజేపీకే దేవుడు కాదు. అందరి వాడు.. రామ మందిర నిర్మాణం కోసం బలిదానం చేసిన వాళ్లంతా కరసేవకులే..దేవుడి అక్షింతలను కూడా రాజకీయం చేస్తున్న వాళ్లు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. దేవుడి అక్షింతల్లో రేషన్ బియ్యం, బాసుమతి, జై శ్రీరాం బియ్యం అనే తేడాలున్నాయా?

నిన్నటిదాకా దేవుడే లేరని మొండి వాదనలు చేసిన కరడుగట్టిన కమ్యూనిస్టులు సైతం ఈరోజు జై శ్రీరాం అంటూ పూజలు చేస్తున్నారు. ఓ మూరు?డా. దేశమంతా జై శ్రీరాం అంటూ మారుమోగుతుంటే మీరేమో దేవుడిని నమ్మబోమని మొండి మాటలు మాట్లాడతారా? మీకు తిండి పెట్టబోమంటూ వాళ్ల ఇంట్లో కుటుంబ సభ్యులు తొడపాశం పెడుతుంటే బయటకొచ్చి కాళ్లకు గజ్జెకట్టి జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తున్నారు.

కరసేవలో పాల్గొన్న. కానీ కరసేవలో బలిదాన త్యాగం చేసే అవకాశం నాకు రాకపోవడం బాధగా ఉంది. హిందువుగా పుట్టడమే కాకుండా అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్టను కళ్లారా చూసే భాగ్యం కలగడం పూర్వ జన్మసుక్రుతం.







అంతకుముందు వరసిద్ది వినాయక ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న సమయంలో పండితులు వేణు మహారాజ్ బండి సంజయ్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. "గతంలో బండి సంజయ్ నా వద్దకొచ్చి రూపాయి ఫలం అడిగారు... నేను ఆనాడే చెప్పిన. మీరు చేసే కష్టంలో రూపాయి విలువైన ఫలితమే అడిగారు. కానీ అమ్మవారు నీకు 10 రూపాయల ఫలితం ఇవ్వబోతుందని చెప్పిన. అనుకున్నట్లే ఎంపీ అయ్యారు. ఈరోజు చెబుతున్నా. రేపు 100 రూపాయల ఫలితం రాబోతోంది. మేం త్వరలో చేయబోయే సాహస్రనామ హెూమంలో మీరు పాల్గొన బోతున్నారు.."అంటూ జోస్యం చెప్పారు. దీంతో అక్కడున్న వారంతా వేణుస్వామి వ్యాఖ్యలపై చర్చించుకోవడం ఆసక్తికరంగా మారింది.

## అయోధ్య కార్యక్రమానికి దూరంగా అద్వానీ

**అయోధ్య,జనవరి22(వెలుతురు):** అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ హాజరుకాలేదు. అయోధ్య రామమందిర పోరాటంలో ఆయన రథసారథిగా నిలిచారు. అయితే అయోధ్యలో విపరీతమైన చలి గాలుల కారణంగా ఆయన ఆరోగ్యం దృష్ట్యా ప్రాణ ప్రతిష్ఠకు హాజరుకాలేదని తెలుస్తోంది. ఆయనతోపాటు బీజేపీకి చెందిన మరో సీనియర్ నేత మనోహర్ జోషి కూడా ఈ కార్యక్రమానికి రాలేదు. 'వాతావరణం చల్లగా ఉండటంతో ఇరువురు నేతల వయసును పరిగణలోకి తీసుకుని అయోధ్యకు రావొద్దని సూచించాం. దీనికి వారు అంగీకరించారు' అని రామాలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ గతంలో తెలిపారు. అయితే ఇద్దరు నేతలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారని వీహెచ్‌పీ వర్కింగ్ ప్రెసిడెంట్ అలోక్ కుమార్ వెల్లడించారు. అప్పటి నుంచి వీరి రాకపై సందిగ్ధం ఏర్పడింది. చలి గాలుల ప్రభావంతో అద్వానీ, జోషిలు అయోధ్యకు రావడం శ్రేయస్కరం కాదని వైద్యులు చెప్పడంతో ఇరువురు నేతలు సోమవారం జరిగిన కార్యక్రమానికి రాలేకపోయారు. 2023 డిసెంబర్‌లో రామమందిరం ప్రారంభోత్సవానికి హాజరు కావాల్సిందిగా ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషిలను వీహెచ్‌పీ ఆహ్వానించింది.

## శ్రీరామప్రాణప్రతిష్ట సమయం : స్పైస్‌జెట్ ప్రత్యేక ఆఫర్

**న్యూఢిల్లీ,జనవరి22(వెలుతురు):** అయోధ్య రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ ప్రత్యేక సేల్‌ను ప్రారంభించింది. అందులో భాగంగా కనిష్ఠంగా రూ.1,622 నుంచే టికెట్ల ధరలు ప్రారంభమవుతున్నట్లు తెలిపింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలన్నింటికీ (వన్‌-వే) ఈ సేల్ వర్తిస్తుందని పేర్కొంది. స్పైస్‌మ్యాక్స్, యూఫస్ట్ వంటి యాడ్‌-ఆన్‌లు సహా సీట్ల ఎంపిక ఛార్జీలపై అదనంగా 30 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపింది. ఈ సేల్‌లో భాగంగా టికెట్ బుక్ చేసుకున్నవారు విమానం బయలుదేరడానికి 96 గంటల ముందు వరకు ఉచితంగా ప్రయాణ తేదీని మార్చుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. జనవరి 22 నుంచి 28 మధ్య బుక్ చేసుకునే టికెట్లకు మాత్రమే ఈ ఆఫర్ వస్తుంది. జనవరి 22 నుంచి 2024 సెప్టెంబర్ 30 మధ్య ప్రయాణించాల్సి ఉంటుంది. ముంబయి-గోవా, దిల్లీ-జైపుర్, గువాహటి-బాగ్‌డోగ్రా వంటి ప్రముఖ మార్గాల్లో కనిష్ఠ ధర అయిన రూ.1,622 వర్తించనుంది. అయోధ్యకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చడంలో భాగంగా స్పైస్‌జెట్ (÷ఔతిఇ౹ఏ౹బి) ఇప్పటికే వివిధ నగరాల నుంచి ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక విమానాలను ప్రారంభించనుంది. ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని వేడుకకు హాజరవుతున్న వారి కోసం ఆదివారం ప్రత్యేక విమానాన్ని నడిపింది. ఎం-సైట్, మొబైల్, యాప్, వెబ్‌సైట్, రిజర్వేషన్ కౌంటర్లు, ప్రత్యేక ట్రావెల్ ఏజెంట్ల వద్ద బుక్ చేసుకున్న అన్ని టికెట్లపై ఈ ఆఫర్ వర్తిస్తుంది.















# అయోధ్యలో ప్రముఖుల సందడి


## సినీరాజకీయ ప్రముఖుల రాక

**అయోధ్య,జనవరి22వెలుతురు:** అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరయ్యారు. ఇక అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్య మొత్తం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ÷ూమమందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడానికి బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, గాయకుడు సోనూ నిగమ్ అయోధ్యకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వివేక్ ఒబెరాయ్ మాట్లాడుతూ ఇది అద్భుతమని, మ్యాజికల్ మూమెంట్ అని చెప్పారు. రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడానికి అయోధ్యకు వస్తున్న అతిథులందరికీ ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిథులందరికీ ఆయన శు భాకాంక్షలు తెలియచేశారు.

క్రీడాకారులు సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోని, సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, రాహుల్ ద్రావిడ్, సౌరవ్ గంగూలీ, అనిల్ కుంబ్లే, మిథాలీ రాజ్, గౌతం గంభీర్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, హర్మన్ ప్రీత్ కౌర్, నీరజ్ చోప్రా, విశ్వనాథన్ ఆనంద్, సైనా నెహ్వాల్, పీవీ సింధు, కోచ్ పు÷–లలెల గోపిచంద్, పీటీ ఉష, లియాండర్ పేస్, కరణం మల్లేశ్వరి, కళ్యాణ్ చౌబే, దేవేంద ఝంజడ్లా, భైచుంగ్ భూటియా, బచేంద్రి పాల్, ప్రకాష్ పదుకొనేకు రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానం అందింది. బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీ తీవ్రమైన చలి వాతావరణం కారణంగా అయోధ్య ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరుకాకూడదని నిర్ణయించుకున్నట్టుగా తెలుస్తోంది. వయసు, ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. కాగా ఎల్‌కే అద్వానీ ప్రస్తుత వయసు 96 సంవత్సరాలు. బాలీవుడ్ సెలబ్రిటీలు అమితాబ్ బచ్చన్, కత్రినా కైఫ్, విక్కీ కౌశల్, రణ్‌బీర్ కపూర్, అలియా భట్, నిర్మాత రోహిత్ శెట్టి, జాకీ ష్రోఫ్, మాధురీ దీక్షిత్, ఫిల్మ్‌మేకర్ రాజ్‌కుమార్ హిరానీతో పాటు పలువురు సెలబ్రిటీలు సాంప్రదాయ దుస్తులు ధరించి అయోధ్యకు చేరుకున్నారు. వేర్వేరు పుణ్యక్షేత్రాల నుంచి తీసుకొచ్చిన 114 కలశాల పుణ్యజలంతో రామ్‌లల్లా విగ్రహానికి అభిషేకం చేసిన పూజారులు.

యోధ్య చేరుకున్న మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు. ప్రయాణంలో ఆయన వెంట టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు ఉన్నారు. ప్రాణప్రతిష్ఠ వేళ దేశవ్యాప్తంగా వీఐపీలు, వీవీఐపీలు అయోధ్యకు తరలివెళ్తున్నారు. ఇప్పటికే చాలా మంది ప్రముఖులు చేరుకున్నారు. రాజకీయ, సినీ, పారిశ్రామిక, ఇతర రంగాలకు చెందినవారు ఈ జాబితాలో ఉన్నారు. మంగళవారం నుంచి భక్తులకు బాలరాముడి దర్శన భాగ్యం కలగనుంది. కాగా.. ప్రాణ ప్రతిష్ఠ అనంతరం రామ్‌లల్లాకు ముందుగా నివేదించే 56 రకాల భోగ్ ప్రసాదం ఇప్పటికే లఖ్‌నవూ నుంచి అయోధ్యకు చేరుకుంది.




















# జాలీగా.. బాలి వెళ్లొద్దామా...



నేలతల్లికి పచ్చని చీర చుట్టినట్టు పరుచుకున్న వరిచేలు, గత వైభవానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన పురాతన కట్టడాలు, అణువణువునా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఎన్నో ఆలయాలు, నోరురించే రుచులతో ఆహార ప్రియులను కట్టిపడేసే వంటలు, అనేక రకాల జాతులకు చెందిన వానరాలకు ఆలావాలమైన అడవులు....ఇన్ని ప్రత్యేకలతో బాసిల్లుతుంది కాబట్టే బాలి పర్యాటకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. హనిమూన్ వెళ్లే జంటలకయినా, కుటుంబంతో ఆనందంగా విహారానికైనా, చివరకూ ఒంటరి పక్షులకయినా చక్కటి అనువైన ప్రదేశం బాలి. ఇండోనేషియాకు ప్రధాన ఆదాయ వనరుగా బాసిల్లితున్న బాలి ఒక ద్వీపం. మరి ఒకసారి అక్కడి ప్రత్యేకలతను చూసొద్దాం పదండి...



### ఆధ్యాత్మికం...

బాలిలో దాదాపు 20వేలకు పైగా ఆలయాలు ఉన్నాయి. వీటన్నింటిని సందర్శించుకోవాలంటే ఈ వేసవి సెలవులు సరిపోవు. కాబట్టి ముఖ్యంగా చూడాల్సిన ఆలయాల జాబితాను తయారు చేసుకుని దాని ప్రకారం దర్శించుకుంటే బాగుంటుంది. వీటిలో సముద్రం మధ్యలో కొండ శిఖరం మీద వెలసిన 'తనాహ లాట్' ఆలయం, సముద్ర జీవుల ప్రదర్శనశాల, అగ్ని చుట్టూ నృత్యం చేసే కళాకారులతో అబేధ్యమైన కొండ మీద వెలసిన మరో ఆలయం 'ఉలువాటు'. బాలీయులు ఎక్కువగా సందర్శించే మరో ప్రముఖ ఆలయం 'మాతృ ఆలయం'. ఈ ఆలయాలను తప్పక సందర్శించాలి.

### ఆహారం...

భోజన ప్రియులకు చక్కటి విహార స్థలం బాలి. ఇక్కడ వడ్డించే ఆహారంలో ప్రధానంగా ఉండేవి కొబ్బరి, మసాలాలతో కూడిన మాంసం, సముద్ర ఆహారం. ఇక్కడి ప్రత్యేక వంటకాలు సతాయ్ (వేయించిన మాంసం), బాబీ గులింగ్ (ఉప్పు చల్లి వేయించిన పంది మాంసం), నాసీ గోరెంజ్ (సుగంధ ద్రవ్యాలు, మాంసం, కొబ్బరి, బియ్యంతో కలిపే వండే బాలీ ప్రత్యేక సంప్రాదాయ వంటకం).

### ఊయలలో విహరిద్దాం...

బాలి వెళ్లిన వారు ఎవరైనా తప్పక సందర్శించాల్సింది, ప్రయత్నించి చూడాల్సినవి ఊయలలు. 20మీటర్ల ఎత్తులో గాలిలో ఊగుతూ సముద్రాన్ని, ఆకాశాన్ని, అడవిని చూడటం ఒక వింత అనుభూతి. బాలిలోని 'ఉబుద్' ప్రాంతం ఈ ఊయలలకు ప్రసిద్ధి. ట్రెక్కింగ్, సీతాకోక చిలుకల ఉద్యావనవనానికి సమీపంలో ఉన్న ఉబుద్‌లో నాలుగు చోట్ల నాలుగు వేర్వేరు ఎత్తుల్లో ఉన్న ఈ ఊయలలను సాహిసికులు సందర్శించకుండ ఉండలేరు.

### వరి మడులు...

ద్వీపం అంతా పరుచుకున్న పచ్చటి వరిమడులు కనులవిందుగా ఉంటాయి. ఉబుద్స్ తెగలల్లాంగ్, తబనాన్స్ జతిలువిహ ఈ వరిమడులకు ప్రసిద్ధి గాంచాయి. ఫోటోగ్రాఫి అంటే ఆసక్తి ఉన్న వారు తమ కెమరాలకు పని చెప్పి అద్భుతమైన దృశ్యాలను బంధించవచ్చు.

### కోతులకు అడ్డా ఉబుద్ అడవి...

విభిన్న జాతులకు చెందిన కోతులకు ప్రసిద్ధి ఈ సంరక్షణా కేంద్రం. 'పెడంటిగల్'లో ఉన్న ఈ అడవిలో అడవి అందాలను ఆస్వాదిస్తూ వెళ్తు కోతులను చూడొచ్చు, స్వయంగా వాటికి మనమే ఆహారాన్ని పెట్టవచ్చు.

## అక్కడ...పురుషులకు నో ఎంట్రీ!

పురుషుల్లేని ప్రపంచంలోకి వెళిపోవాలని ఏదో ఒక క్షణంలో కొంతమంది మహిళలైనా అనుకొని ఉంటారు. అలాంటి వారి కోసమే ఏకంగా ఓ దీవి ఉందట. దాని పేరే 'సూపర్ షి ఐలాండ్'. ఈ దీవికి చేరుకోవాలంటే మీరు ఫిన్‌లాండ్ వెళ్లాల్సిందే. అమెరికాకు చెందిన క్రిస్టినా రోత్ అనే మహిళా వ్యాపారవేత్తకు ఈ



ఐడియా తట్టింది. ఓ కన్సెల్టింగ్ సంస్థకు సీఈవోగా పనిచేసిన రోత్ కొన్నాళ్ల క్రితం రాజీనామా చేసి ప్రపంచాన్ని చుట్టడం మొదలుపెట్టారు.

అప్పుడే ఎంతో మంది మహిళలను కలుసుకొని, వారి కష్టాలను తెలుసుకున్నారు. ఇదే క్రమంలో తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి ఫిన్‌లాండ్‌కు వెళ్లిన రోత్, అక్కడ ఓ దీవిని చూశారు.. వెంటనే నచ్చేసి కొనుగోలు చేశారు. మహిళల కోసమే ప్రత్యేకంగా ఆ దీవిలోనే రిసార్ట్ ఓపెన్ చేశారు. ఇదే ఇప్పుడు క్రేజీ న్యూస్. అన్నట్టు అక్కడికి వెళ్లాలంటే వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలి. ప్రస్తుతం వీవీఐపీలకు మాత్రమే ఎంట్రీ ఉంది. జూలై 1 నుంచి సాధారణ ప్రజలందరికీ ఈ దీవి అందుబాటులోకి వస్తుందట. అయితే మద్యపానానికి అనుమతి లేదు.

## సౌదీ పర్యాటకానికి ఈవీసా

సౌదీ అరేబియా వెళ్లాలంటే అందరికీ కుదిరేది కాదు. అక్కడికి పనిచేయడానికి వెళ్లే ఉద్యోగులు, కార్మికులు, మక్కా మదీనా పుణ్యక్షేత్రాలను దర్శించే ముస్లిం మతస్థులకు మాత్రమే వీసాలు మంజూరు చేసేది సౌదీ ప్రభుత్వం. అందుకే ఆ దేశం కూడా తన నిబంధనలను సడలించింది. కింగ్‌డమ్ టవర్, రాయల్ ఎయిర్ ఫోర్స్ మ్యూజియం... ఆ దేశంలో చూడటానికి ఎన్నో ప్రదేశాలు ఉన్నాయి. సంగీత విభావరులు, రేసింగ్, ఫుట్‌బాల్ లాంటి క్రీడా వేడుకలకు హాజరయ్యే అభిమానుల కోసం తొలిసారిగా ప్రత్యేకంగా ఈవీసా జారీ చేయనుంది సౌదీ ప్రభుత్వం. దీని పేరు 'షరెక్'. సాంస్కృతిక, పర్యాటక రంగాల్లో ప్రపంచ దృష్టిని ఆకర్షించడానికి ఈ వీసా ఉపయోగపడుతుందని సౌదీ భావిస్తోంది.

### ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

ఈ వీసాతో సౌదీలో ఎక్కడికైనా వెళ్లే అనుమతి ఉంటుంది. ఎలాంటి నిబంధనలూ ఉండవు. దీని ఖరీదు 170 డాలర్లు ( సుమారు రూ. 13 వేలు). దీనికి కోసం ఎంబసీల చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఆన్‌లైన్‌లో మీ వ్యక్తిగత వివరాలు, పాస్‌పోర్టు కాపీని, పాస్‌పోర్టు ఫొటోను విదేశీ వ్యవహారాల శాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్లి అప్‌లోడ్ చేసి, ఈవీసా రుసుము చెల్లిస్తే చాలు. అన్ని వివరాలు పరిశీలించి, ఈ వీసాను మీ మెయిల్‌కి పంపిస్తారు.



## ప్లానింగ్‌తో యాత్రల ఖర్చు ఆదా!

అమెరికన్ డాలర్‌కూ, భారతీయ రూపాయికీ మధ్య వ్యత్యాసం రోజురోజుకూ పెరిగిపోతోంది. కానీ, దీని ప్రభావం విదేశీ పర్యటనలకు వెళ్ళాలనుకుంటున్న భారతీయుల మీద పెద్దగా కనిపించకపోవడం విశేషమే. అయితే, ప్రస్తుత సీజన్‌లో విదేశాలకు వెళ్ళడం కోసం సమాచారం కోరే, బుకింగ్స్ చేసుకొనే వారి సంఖ్య తగ్గకపోయినా, బడ్జెట్ విషయంలో కాస్త ఆలోచిస్తున్న ధోరణి కనిపిస్తోందని పర్యాటక సంస్థలు చెబుతున్నాయి. ఇంకా తమ విదేశీ యాత్రల కోసం పూర్తి ప్రణాళిక వేసుకోని వారికోసం కాక్స్ అండ్ కింగ్స్ ట్రావెల్ ఆపరేటింగ్ సంస్థ రిలేషన్‌షిప్స్ హెడ్ కరణ్ ఆనంద్ అందిస్తున్న టిప్స్:

### గ్రూపే బెస్ట్:

అంతర్జాతీయ పర్యాటక గమ్యాలకు బుకింగ్ చేసుకుంటున్నప్పుడు, గ్రూప్ టూర్లను ఎంపిక చేసుకోండి. దీనివల్ల మీ ట్రిప్ ఖర్చు బాగా తగ్గుతుంది. వ్యక్తిగత టూర్లకీ వీటికీ తేడా ఏమిటంటే, గ్రూప్ టూర్లలో... వసతి, రవాణా, బ్రేక్‌ఫాస్ట్, టూర్ మేనేజర్, వివిధ ప్రదేశాలకు ప్రత్యేకంగా చేరుకొనే సదుపాయం... ఇలా మీకు ఎన్నో సౌకర్యాలు కలిసి ఉంటాయి. అన్ని సౌకర్యాలూ కలిసి ఉన్న గ్రూప్ టూర్ల వల్ల మీకు ఆదా అయ్యే మొత్తాలను భోజనాలకూ, షాపింగ్‌కూ, ఖాళీ సమయాల్లో ఇతర కార్యకలాపాలకూ ఖర్చు పెట్టుకోవచ్చు.

### ముందే చెల్లించండి:

విదేశీ ప్రయాణ ఖర్చుల్ని తగ్గించుకోవాలంటే, ముందుగానే బుకింగ్స్ చేసుకోవాలి. చెల్లింపులు కూడా ముందే జరిపెయ్యాలి. చాలామంది ముందు బుకింగ్ చేసుకొని తరువాత చెల్లించవచ్చని భావిస్తూ ఉంటారు. ఈలోపల విదేశీ మారకద్రవ్యంలో వచ్చిన తేడా కారణంగా వసతి, భోజనాలు, సైట్ సీయింగ్, టికెట్ బుకింగ్ లాంటి వాటిపై అదనపు మొత్తాలు చెల్లించాల్సి రావచ్చు. ప్యాకేజీకి అయ్యే మొత్తాన్ని ముందే చెల్లించడం వల్ల తరువాత ధరల్లో మార్పులు వచ్చినా వాటి ప్రభావం ఉండదు.

### గో ఇన్‌డైరెక్ట్:

ఏ గమ్యానికైనా నేరుగా చేరుకొనే విమానాల ఛార్జీలు అదే మార్గంలో నడిచే ఇన్‌డైరెక్ట్ విమానాల కన్నా సాధారణంగా ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, హైదరాబాద్ నుంచి నేరుగా లండన్‌కు విమానంలో వెళ్ళడానికి బదులు, దుబాయ్ మీదుగా లండన్ వెళ్తే, మొత్తం ఛార్జీల్లో 10 నుంచి 15 శాతం ఆదా అవుతుంది.



### శివార్లు ఉత్తమం:

నగరం మధ్యలో చౌక బడ్జెట్ హోటళ్ళు మీకు దొరకనప్పుడు, శివార్లలో బస చేస్తే డబ్బు ఆదా అవుతుంది. కొంచెం సేపు ప్రయాణం చెయ్యడానికి మీకు ఎలాంటి ఇబ్బందీ లేకపోతే, మీ వసతి ఖర్చుల్లో అదనంగా 10 నుంచి 15 శాతం ఆదా చేసుకోవచ్చు.

### స్టార్లు తగ్గినా ఇబ్బంది లేదు:

విదేశాల్లో ప్రయాణిస్తున్నప్పుడు, అయిదు నక్షత్రాల హోటళ్ళకు బదులు మూడు లేదా నాలుగు స్టార్ల హోటళ్ళలో బస చేయడం డబ్బు ఆదాకు ఉత్తమమైన మార్గం. ముఖ్యంగా యూరప్, ఆస్ట్రేలియా దేశాల్లోని త్రీ స్టార్ హోటళ్ళలో పర్యాటకులకు అద్భుతమైన గదులు, సేవలు, సౌకర్యాలు లభిస్తాయి. కాబట్టి, మీరు డబ్బు ఆదా చేసుకోవాలనుకున్నప్పుడు ఫైవ్ స్టార్ హోటళ్ళను ఎంచుకోకపోవడమే మంచిది.

### ఈ దేశాల గురించి ఆలోచించండి:

విదేశాలకు వెళ్ళాలనుకుంటున్నారు, కానీ ఎక్కడికో ఇంకా నిర్ణయించుకోలేదా? అయితే రూపాయి మారకం రేటు స్థిరంగా ఉన్న దక్షిణాఫ్రికా, టర్కీ, రష్యా, సింగపూర్, మలేసియా, థాయిలాండ్, దుబాయ్, హాంకాంగ్ లాంటి దేశాలను పరిగణనలోకి తీసుకోండి. ఇండోనేసియా, కంబోడియా, ఉజ్బెకిస్తాన్, శ్రీలంకా లాంటి దేశాలు కూడా అద్భుతమైన కన్వర్షన్ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి.

## తెలంగాణలో ఆ ప్రదేశాలు చాలా ఆహ్లాదకరం

### పర్యాటకానికి ప్రత్యేక ప్యాకేజీ
### పది ప్రదేశాల సందర్శన.. ప్రారంభించిన టీటీడీసీ

ఎండలు మండిపోతున్నాయి. ఇంట్లో ఉండాలంటే బోర్ కొడుతోంది. ఒక్కటే ఉక్కపోత. పాఠశాలలు కళాశాలలకు సెలవులు ఇచ్చేశారు. ఈ వేసవిలో నాలుగైదు రోజులు ఎట్లైనా వెళితే ఎంత బా గుండు.. అని ఎవరికైనా అనిపిస్తుంది. కానీ ఎక్కడికెళ్లాలి? ఎలా వెళ్ళాలి? ఎంత ఖర్చవుతుంది? ఇవన్నీ ప్రశ్నలే.. సంపన్నుల సంగతి సరేసరి. వారికి సొంత కార్లు ఉంటాయి. అయితే పేద, మధ్య తరగతి కుటుంబాలకు మాత్రం ఎక్కడి వెళ్ళాలన్నా ఆర్థిక ఇబ్బందులు ఉంటాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (టీఎస్‌టీడీసీ) ప్రత్యేక ప్యాకేజీని ఇటీవలే ప్రారంభించింది. ఇ ఇ ందులో తక్కువ ఖర్చుతో రెండురోజుల పాటు వరంగల్, కరీంనగర్ జిల్లాల్లోని పది పర్యాటక ప్రాంతాలను చుట్టిరావచ్చు. ఏసీ బస్సు. ఒక రోజు హోటల్ బస. దేవాలయాలతో పాటు సరస్సులు, అందమైన ప్రదేశాలు, ప్రాచీన కట్టడాలను కలిపి ఈ టూర్ ప్యాకేజీని సంస్థ రూపొందించింది.

పది ప్రదేశాలు

ఈ ప్యాకేజీ పర్యటనలో భాగంగా రూ. 85,500 కోట్ల వ్యయంతో భారీ ఎత్తున నిర్మిస్తున్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు (కేఎల్ఐపీ)ను దర్శించవచ్చు. 37 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్న ఈ ప్రాజెక్టు శరవేగంగా నిర్మాణం జరుగుతోంది. ప్రాజెక్టు నిర్మా ణం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. దీనిని చూడడానికి తెలంగాణ నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. పర్యటనలో భాగంగా ఇక్కడ పెద్ద ఎత్తున నిర్మాణం అవుతున్న బ్యారేజీలు, రిజర్వాయర్లు, సర్జ్ పూల్స్, సొరంగాలు, కాలువలు, పంప్‌హౌస్‌లను చూడవచ్చు. ప్రజల ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని టీఎస్‌టీడీసీ ప్రత్యేకంగా ఈ టూర్ ప్యాకేజీకి రూపకల్పన చేసింది.

ఈ యాత్రలో భాగంగా యాదాద్రి జిల్లాలోని యాదగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం, హన్మకొండలోని వేయిస్తంభాలగుడి, భద్రకాళి దేవాలయం, భూపాలపల్లి జయశంకర్ జిల్లా వెంకటాపూర్‌లోని రామప్ప, లక్నవరం, కాళేశ్వరం, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కోటిలింగాలు, ధర్మపురి, కొండగట్టు, వేములవాడ, సిద్దిపేట జిల్లా వర్గల్‌లోని



విద్యా సరస్వతి దేవాలయాలను సందర్శించవచ్చు. ఈ టూర్ ప్రతీ శనివారం ఉదయం 7.30 గంటలకు హైదరాబాద్‌లో ఉదయం 8గంటలకు ప్రారంభమవుతుంది. మర్నాడు ఆదివారం సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకోవడంతో ముగుస్తుంది. శనివారం రాత్రి 10.30 కాళేశ్వరంలోని హరిత హోటల్‌లో బస కల్పిస్తారు. ఈ ప్యాకేజీ టూర్‌ను www.tstdc ద్వారా ఆన్‌లైన్‌లో లేదా టీఎస్‌టీడీసీ కౌంటర్లు, టీఎస్‌టీడీసీ అధీకృత బుకింగ్ ఏజెంట్ల ద్వారా రిజర్వు చేసుకోవచ్చు.



వేసవికాలం వచ్చిందంటే మామిడి పండ్ల రోజులు వచ్చినట్లే... అందుకే మామిడి పండ్లను సమ్మర్ స్పెషల్‌గా అభివర్ణిస్తారు. అంతేకాదు.. పండ్ల రాజా కూడా మామిడే. బంగారు రంగులో, నోరూరించే తీపితో ఎండాకాలానికే ప్రత్యేకంగా నిలిచే పండు మామిడి. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇష్టపడే అమృత ఫలమిది. పచ్చిది కానీ, పండుగానీ ఏదైనా సరే 'ఆహా ఏమి రుచీ!' అనుకోకుండా ఉండలేరు. ఫలాల్లోనే రారాజుగా నిలిచిన మామిడిలో పోషక విలువలూ కూడా ఎక్కువే. న్యూట్రీషినల్ విలువలున్న మామిడి పండ్లతో ఎన్ని రకాల వంటలు చేయొచ్చో.





## మామిడి పన్నా

**కావలసిన పదార్థాలు**

పచ్చి మామిడికాయ 500గ్రాములు, పంచదార అరకప్పు, ఉప్పు రెండు టీస్పూన్లు, ఉప్పు రెండు టీస్పూన్లు, జీలకర్ర రెండు టీస్పూన్లు, పుదీనా ఒకకట్ట, నీళ్లు రెండు కప్పులు.

**తయారుచేసే విధానం**

ముందుగా జీలకర్రను వేగించుకొని పొడి చేసి పెట్టుకోవాలి. తరువాత ఒక పాత్రలో నీళ్లు పోసి మామిడికాయలు వేసి ఉడికించుకోవాలి. నీళ్లు చల్లారిన తరువాత మామిడికాయ గుజ్జు తీసేయాలి. అందులో పంచదార, ఉప్పు. జీలకర్రపొడి, పుదీనా వేసి గ్రైండ్ చేసుకోవాలి.

చల్లగా కావాలనుకంటే ఐస్ ముక్కలు వేసి సర్వ్ చేసుకోవాలి.

## పండ్లలో ఎన్ని రుచులున్నా...

# మామిడి పండ్ల రుచే వేరయా...!

మామిడికాయలు ఎక్కువగా వచ్చే సీజన్‌లో మామిడి ఒరుగులు చేసుకుని, తినాలనిపించినప్పుడు పప్పులో వేసుకుని వండుకోవచ్చు. ఇక పచ్చళ్లలోనైతే, మామిడి ముక్కల పచ్చడి, మాగాయ, ఆవకాయ, తొక్కు పచ్చడి, అల్లం వెల్లుల్లి, కొబ్బరి వేసి కూడా పచ్చళ్లు పెడతారు. మరి కొంతమంది మామిడికాయ నిల్వ పచ్చడిలో బెల్లం కూడా వేస్తారు. ఒక్కొక్కళ్లది ఒక్కో రుచి! చద్దన్నంలో ఆవకాయ బద్ద, పెరుగన్నంలో మామిడి పండు ముక్కలు వేసుకుని తింటుంటే ఆ మజానే వేరు. ఇక వేడి వేడి అన్నంలో ముద్దపప్పు, నెయ్యి, ఆవకాయ కలిపి తింటే... ఆ రుచి వర్ణించడానికి మాటలు చాలవు. ఇవేనా! మామిడిపండుతో హల్వా, ఐస్‌క్రీములు కూడా తయారు చేస్తారు. ఇక షర్బత్‌లు, జ్యూస్‌ల సంగతైతే సరేసరి. రెడీమేడ్‌గా ఫ్రూటీలు, మాజాలు ఉండనే ఉన్నాయి. ఇన్ని రకాలుగా ఉపయోగపడి, నోరూరించే మామిడిని ఇష్టపడని వాళ్లుంటారా?!

మార్కెట్లో వివిధ రకాల మామిడి పండ్లు అందుబాటులో ఉన్నప్పుడు, మీరు ఏ పండ్లు మంచివి? ఏవి రుచిగా ఉంటాయని గందరగోళం చెందవచ్చు. డిఫరెంట్ వెరైటీ మామిడి పండ్లతో ఇలా చాలా మంది సాధారణంగా పొరబడుతుంటారు. వివిధ రకాల మామిడి పండ్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. మామిడి పండ్లలోని రకాలు గురించి మీకు తెలియకపోతే? నేను చెబుతాను వినండి. ప్రపంచ వ్యాప్తంగా 2030 రకాల మామిడి పండ్లున్నాయి. అయితే మన ఇండియాలో మామిడిలో ఎన్ని రకాలున్నా బంగినపల్లి రుచికి ప్రత్యేక స్థానం ఎప్పుడూ ఉంటుంది. ఇంకా వీటిలో నీలం, రసాలు, చందూరా, రుమానియా, రాజమాను, పంచదార కలశ, కోలంగోవా, అల్ఫోన్సో, బదామీ, దుస్సేరీ, సువర్ణ, రేశ, ఇమాం పసంద్, చిలకముక్కు మామిడి, బెంగళూరు మామిడి, మల్గోవ... ఇలా ఎన్ని రకాలో. తన రుచితో రాజులను, చక్రవర్తులను సైతం ఆకట్టుకున్న ఘనత మామిడి పండ్లది.

## మ్యాంగో మస్తానీ


**కావలసినవి:** మామిడి పండు గుజ్జు నాలుగు కప్పులు (కొన్ని నిమిషాలు.. అంటే గుజ్జు చిల్ అయ్యే వరకు ఫ్రిజ్‌లో ఉంచి తీయాలి), పంచదార లేదా తేనె మూడు టేబుల్ స్పూన్లు, పాలు ఒకటింబావు కప్పులు, మ్యాంగో ఐస్‌క్రీం నాలుగు స్కూప్‌లు, బాదం నాలుగు (పలుకులు చేసి. అలంకరణకు), పిస్తా పప్పు ఆరు (తరిగి), జీడిపప్పులు మూడు (సన్నగా తరిగి), మామిడి పండు ముక్కలు కొన్ని (అలంకరణకు).

**తయారీ:** ఓ మాదిరి మంట మీద పాలను పదినిమిషాలు వేడిచేయాలి. తరువాత పంచదార వేయాలి. అది కరిగాక స్టవ్ ఆపేయాలి. పాలు గది ఉష్ణోగ్రతకు చేరుకున్నాక వాటిని కొన్ని నిమిషాలు ఫ్రిజ్‌లో పెట్టాలి.

అర కప్పు మామిడి పండు గుజ్జును పక్కకు తీసి... మిగతా గుజ్జును బ్లెండర్‌లో వేయాలి. పాలు కూడా పోసి బ్లెండ్ చేయాలి.

సర్వ్ చేసే గ్లాసుల్లో రెండు టేబుల్ స్పూన్ల మామిడి పండు గుజ్జు వేయాలి. తరువాత బ్లెండ్ చేసిన మిల్క్‌షేక్‌ను గ్లాసులో ముప్పావు వంతు వరకు పోయాలి. పైన ఒక స్కూప్ మ్యాంగో లేదా వెనిల్లా ఐస్‌క్రీంలను వేయాలి.

బాదం, పిస్తా, జీడిపప్పు పలుకులతో పాటు తరిగిన మామిడి పండు ముక్కలతో అలంకరించాలి. ఇష్టపడే వాళ్లు టూటీఫ్రూటీ, చెర్రీలను కూడా వేసుకోవచ్చు. చల్లచల్లగా, తియ్యతియ్యగా, కరకరలాడుతూ రుచికరంగా ఉండే మ్యాంగో మస్తానీ రుచి సేవించి తెలుసుకోవాల్సిందే.



## మామిడి షర్బత్

**కావాల్సిన పదార్థాలు**

మామిడి ముక్కలు అర కప్పు, పుదీనా 10 ఆకులు, చక్కెర 1 టీ.స్పూను

జీలకర్ర పొడి 1 టీస్పూను, ఉప్పు 1 టీస్పూను, నీళ్లు 3 కప్పులు.

**తయారీ విధానం**

మామిడి కాయ ముక్కలు, చక్కెర, ఉప్పు, పుదీనా, జీలకర్ర పొడి ఫుడ్ ప్రాసెసర్‌లో వేసి తిప్పాలి.

తర్వాత నీళ్లు పోసి తిప్పాలి.

షర్బతని వడగట్టి, గ్లాసుల్లో పోసి, ఐస్‌క్యూబ్స్ వేసి సర్వ్ చేయాలి.





## మామిడిపండు లస్సీ

**కావాల్సిన పదార్థాలు:** పెరుగు125 ఎంఎల్, ఫ్రిజ్‌లో పెట్టిన నీళ్లు200 ఎంఎల్, ఐస్‌క్యూబ్స్ 8, మామిడిపండు1 (తరిగినది), చక్కెర 1 టేబుల్‌స్పూను.

**తయారీ:** పైన పేర్కొన్న పదార్థాలన్నింటినీ బ్లెండర్‌లో వేసి బాగా గ్రైండ్ చేయాలి. ఆ డ్రింకును గ్లాసులో పోసుకుని తాగితే ఎంతో హాయిగా అనిపిస్తుంది. చిన్నపిల్లలు మామిడిపండు లస్సీని బాగా ఎంజాయ్ చేస్తారు. ఇవే కాకుండా మజ్జిగతేనె కలిపిన డ్రింకు తాగితే వయసు మీద పడదు.



## మ్యాంగో ఐస్‌క్రీం

**కావలసిన పదార్థాలు**

మామిడి పండు గుజ్జు ఒక కప్పు, మామిడి పండ్లు రెండు (చిన్న ముక్కలుగా కోయాలి), పాలు ఒక కప్పు, వెన్న లేదా క్రీమ్ మూడు కప్పులు, కస్టర్డ్ పౌడర్ ఒక టేబుల్ స్పూను, వెనీలా ఒక టేబుల్ స్పూను, చక్కెర ఒక కప్పు.

**తయారీ విధానం**

పావు కప్పు పాలల్లో కస్టర్డ్ పౌడర్ వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. మిగిలిన పాలల్లో చక్కెర వేసి వేడి చేయాలి. పాలు మరుగుతున్నప్పుడు కస్టర్డ్ పౌడర్ కలిపిన పాలు కూడా పోసి 2 నిమిషాలు మరిగించి, దింపేసి చల్లారనివ్వాలి. తర్వాత మామిడి పండు గుజ్జు, ముక్కలు, వెన్న, వెనీలా వేసి బాగా కలిపి మూడు గంటలు డీప్‌ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి.

## మ్యాంగో జెల్లీ షియస్ ఐస్‌ఫ్రూట్

**కావలసిన పదార్థాలు:** మామిడి గుజ్జు ఒకటిన్నర కప్పు, నీళ్ళు అరలీటరు, పంచదార 1 కప్పు, అగార్ అగార్ (చైనా గ్రాస్) 10 గ్రాములు.

**తయారీ విధానం:** అగార్ అగార్‌ను నీళ్ళలో వేసి పావుగంట నానబెట్టాలి. తరువాత నీళ్ళలో పూర్తిగా కరిగే వరకూ సన్నని మంటమీద ఉడికించాలి. తరువాత పంచదార వేసి అది కరిగిన తర్వాత మామిడి గుజ్జు వేసి బాగా కలిపి మంట కట్టేయాలి. ఈ మిశ్రమాన్ని వెంటనే ఐస్‌ఫ్రూట్ మౌల్డ్‌లలో పోసి రెండుగంటలు డీప్ ఫ్రిజ్‌లో పెట్టాలి. తరువాత మౌల్డ్‌లను బయటకు తీసి ఒకసారి పంపుకింద ఉంచి తీశాకే ఐస్‌ఫ్రూట్‌ను మౌల్డ్ నుంచి బయటకు తియ్యాలి.



## మ్యాంగో మౌస్

**కావాల్సిన పదార్థాలు:** పండిన మామిడికాయలు 2, జెలటిన్ 15 గ్రాములు, కోడిగుడ్లు 3 (పచ్చసొన మాత్రమే తీసుకోవాలి), ఉప్పు తగినంత, చక్కెర పావుకప్పు, క్రీమ్ 6 టేబుల్‌స్పూన్లు.

**తయారీవిధానం:**

మామిడిపండ్లను శుభ్రంగా కడిగి తొక్కతీసేయాలి. మామిడి టెంకల్ని తీసేయాలి. ఆ తర్వాత రెండు మామిడిపండ్ల గుజ్జును తీసి బ్లెండ్ చేయాలి. దీన్ని ఒక బౌల్‌లో



తీసుకుని క్రీమ్ వేయాలి. కోడిగుడ్ల పచ్చసొనను ఉప్పుతో కలిపి డబుల్ బాయిల్ చేయాలి. దాంట్లోకి చక్కెర చల్లాలి. అలాగే ద్రవంపోయేంత వరకూ వేడిచేస్తూ పోతే క్రీమ్‌లాగా తయారవుతుంది. ఆ మిశ్రమాన్ని మామిడిపండ్ల గుజ్జును కలపి పక్కనబెట్టుకోవాలి. ఈ మిశ్రమంలోకి నీటితో కరిగించిన జెలటిన్‌ను వేయాలి. ఫ్రిజ్‌లో మూడుగంటల పాటు పెట్టుకుని సర్వ్ చేసుకోవచ్చు

## మామిడి కుల్ఫీ

**కావలసిన పదార్థాలు:** పెద్ద మామిడి పళ్ళు 2, పాలు 4 కప్పులు, క్రీం 1/2 కప్పు, కండెన్సడ్ మిల్క్(స్వీట్) అరలీటరు, పిస్తా, బాదం తురుము 1 టేబుల్ స్పూను, కుంకుమపువ్వు అరటీస్పూను, పంచదార 1 కప్పు.

**తయారీ విధానం:** పాలు సగం అయ్యేవరకూ మరిగించాలి. తరువాత క్రీం, కండెన్సడ్ మిల్క్‌లను కూడా పోసి సన్నని మంటమీద పదార్థం చిక్కగా క్రీంలా అయ్యేవరకూ కలుపుతూ ఉడికించాలి. ఆ తరువాత పంచదార వేసి మరో రెండు నిమిషాలు ఉడికించి పిస్తా, బాదం తురుము, కుంకుమపువ్వ వేసి దించేయాలి. తరువాత మామిడిపండు చెక్కుతీసి, సగానికి కోసి టెంక తీసివేయాలి. ముక్కల మధ్య భాగంలో కొంత గుజ్జును తీసేసి ఆ ఖాళీలో పాలమిశ్రమాన్ని పోసి ఐదారుగంటలపాటు డీప్ ఫ్రీజర్‌లో ఉంచాలి.



